


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 25 జులై 2025 | పేజీలు 12






# కాణిపాకంలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు..

**భక్తులను దోపిడీకి గురి చేయకండి..**
**ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేయండి..**
**దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఈవో**
**భక్తులకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన కర్తవ్యం**
**కాణిపాక ఆలయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పెంచల కిషోర్..**

**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ కాణిపాక స్వయం వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం తోపాటు ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలలో అలాగే దేవస్థానానికి సంబంధించిన దుకాణాలలో ఎక్కడ గాని నిబంధనలు అతిక్ర మించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కాణిపాక ఆలయ ముఖ్య కార్య నిర్వహణ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. గురువారం ఆలయ ముఖ్య నిర్వహణ అధికారి కాణిపాక ఆలయ పరిసర ప్రాంతాలలో గల ఆలయానికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లలో ఆకస్మిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ పరిసర ప్రాంతాలలో గల పలు దుకాణాలను పరిశీలించి



భక్తులకు దుకాణ యాజమానులు విక్రయిస్తున్న వస్తువుల ధరలను పరిశీలించారు. అలాగే దేవస్థానానికి సంబంధించి వాహన పూజలు నిర్వహించే వాహన మండపం మండపం పక్కన ఉన్న దుకా ణాన్ని ప్రత్యేకించి పరిశీలించారు. ఈ దుకాణా లలో వాహన పూజలకు సంబంధించిన పూజా సామాగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఈవో దృష్టికి రావడంతో ఆయన ఈ ఆకస్మిక తనిఖీల్లో ఆ దుకా ణాన్ని పరిశీలించి దుకాణ యాజమానితో పూజా సామాగ్రి ధరలు అడిగి తెలుసుకు న్నారు. ఏ దుకాణానికి అయితే అను మతి ఇవ్వడం జరిగిందో అందులో ఆ దుకాణానికి సంబంధించిన వస్తువులు మాత్రమే విక్రయించాలన్నారు. అధిక ధరలకు వాహన పూజా సామాగ్రిలు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామ న్నారు. అంతేకాకుండా పూజా సామాగ్రి దుకాణం మిగతా 8లో..

సమస్యల పరిష్కారంపై రెవెన్యూ

## యంత్రాంగం దృష్టి పెట్టండి

- వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు బాధ్యతగా పనిచేయండి.
- రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గి ఉద్యోగ ధర్మాన్ని విస్మరించొద్దు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


వివరాలు 8లో



## టీటీడీకి రూ.2 కోట్లు విరాళం

2 లో






**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠ్యపుస్తకాల పంపిణీ లో పెద్దపంజాణి మండల ఎంఈఓ చేతివాటం ప్రదర్శించి పాఠ్య పుస్తకాలు పాఠశాలల వరకు చేరివేతలకు చెల్లించే రవాణా చార్జీలు చెల్లించకుండా స్వాహా చేసినట్లు పెద్దపంజాణి మండలంలో ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పెద్దపంజాణి మండలానికి సంబంధించిన పాఠ్య పుస్తకాలను స్టాక్ పాయింట్ గా ఉన్న పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చేర్చారు. ప్రతి పాఠశాలకు స్టాక్ పాయింట్ వద్ద నుండి స్థానిక ఎంఈఓ ల ద్వారానే మండలంలోని అన్ని పాఠశాలకు రవాణా చేయవలసి ఉంటుం. దీనికిగాను ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలను వారి వారి పాఠశాలలకు చేర్చేందుకు పదకొండు రూపాయలు రవాణా చార్జీ క్రింద ప్రభుత్వం చెల్లిస్తుంది. దీనిని ఆసరాగా చేసుకున్న మిగతా 2లో..




## ఎమ్మెల్సీ మురళీధర్‌పై చేసిన వ్యాఖ్యల్ని

# తప్పుబట్టిన వైసిపి నాయకులు

**వైసీపీ నాయకులపై టీడీపీ నాయకులు పెడుతున్న తప్పుడు కేసులను నిశితంగా గమనిస్తున్న ప్రజలు**

**కోట,మేజర్ న్యూస్** సౌమ్యుడు, వివాదారాహితుడు, నిజాయితీపరుడు, నిబద్ధతతో కూడిన రాజకీయాలు చేసే మా నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ కూటమి ప్రభుత్వ పాలనపై వాస్తవాలు మాట్లాడితే.. సద్విమర్శలు చేస్తే.. సమాధానంగా సద్విమర్శలు చేయాల్సింది పోయి వ్యక్తిగత దూషణలు చేస్తారా..? మేరిగమురళీధర్ ను విమర్శించే స్థాయి ఈ చోటా నాయకులకు ఉందా.? మా నాయకుడు మాట్లాడిన మాటలకు మేం మాట్లాడే మాటలకు ఆధారాలతో చర్చకు మేము సిద్ధం.. సద్విమర్శ తో సంస్కారవంతమైన భాషతో స్పందించండి'.. అంటూ కోట మండలం వైసీపీ నాయకులు హితవు పలికారు.కోట మండలం విద్యానగర్ లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్ లో గురువారం వైసీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసీపీ నాయకుడు మేరిగమురళీధర్ పై బుధవారం కోట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుల చేసిన విమర్శలపై వైసీపీ నాయకులు పై విధంగా స్పందించారు.

**కోట మాజీ జడ్పీటీసీ ఉప్పల ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ...**

కోట మండలానికి చెందిన కొంతమంది చోటా నాయకులు మేరిగమురళీధర్ ను విమర్శించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. వాస్తవాలు మాట్లాడితే విమర్శలు చేస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారా అని ప్రశ్నించారు. మూడు పార్టీలు కలిసి వచ్చినా 40 శాతం ఓట్లతో ప్రజలు తమవైపు నిలబడ్డారని నైతికంగా విజయం తమదేనని అన్నారు. ఎన్నికల సమయంలో 143 హామీలు ఇచ్చి పథకాల్లో కోతలు విధిస్తున్నారని సర్వేలు సర్టిఫికెట్ల పేరిట పథకాలకు అనర్హులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు మీ హామీలు నమ్మి మోసపోయారని దీంతో అంగన్వాడీ ఉద్యోగులు ఆశా వర్కర్లు ధర్నాలకు దిగుతున్నారని ఉద్యోగులు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. మీకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది జవాబుదారితనంతో పరిపాలించండి. ప్రతిపక్ష పార్టీ నాయకులుగా ప్రజల పక్షాన బాధ్యతతో తాము తప్పులు లేవనేత్తినప్పుడు తప్పులుంటే సరిద్దుకోండి. ఇలాంటి కౌంటర్లతో వ్యక్తిగత దూషణలతో ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.



**వైసీపీ కోట మండలం అధ్యక్షుడు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..**

తెలుగుదేశంపార్టీ నాయకులు వైసీపీ నాయకులపై పెడుతున్న తప్పుడు కేసులను నిశితంగా గమనిస్తున్న ప్రజలు సుపరిపాలన పేరుతో టీడీపీ చేపట్టిన కార్యక్రమాన్ని చూసి బెంబేలెత్తుతున్నారని అన్నారు. పథకాలు తమకు అందలేదని చెబితే తమపైనా ఎక్కడ తప్పుడు కేసులు పెడతారేమో అని భయపడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వంలోని ప్రతిపాదనలు, మొదలైన పనులు టీడీపీ ప్రభుత్వం వచ్చినందున కొనసాగుతున్నాయే తప్ప కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. మండల కేంద్రాల్లో తప్ప గ్రామాల్లో ఎక్కడ రోడ్లు నిర్మించిన దాఖలాలు లేవన్నారు. కోట ఆర్టీసీ నుండి క్రాస్ రోడ్డు వరకూ రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందా కళ్ళు తెరిచి చూడాలన్నారు.పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి

**పాదర్తి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ..** మేరిగమురళీధర్ వ్యాఖ్యలన్నీ వాస్తవమన్నారు. చిల్లకూరు మండలంలోని తిక్కవరం పాఠశాలలోని 310 మంది విద్యార్థులకు తల్లికి వందనం నగదు జమ కాకపోవడాన్ని గూడూరు సబ్ కలెక్టర్ కూడా నిర్ధారించారని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో కోటి రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. ప్రతి 2500 జనాభాకు గ్రామ సచివాలయాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాల నిర్మించడం అభివృద్ధి కాదా అన్నారు. రైతులకు ఎరువులు, యూరియా విరివిగా దొరికేది అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదని మద్దతు ధరలు లేక రైతులు నష్టపోతున్నారన్నారు. వాస్తవాలకు విమర్శలకు హుందాతో కూడిన రాజకీయ విమర్శలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోట మండల అధ్యక్షుడు పలగాటి సంపత్ రెడ్డి, కోట మండల జడ్పీటీసీ దాసరి కోటయ్య, మాజీ జడ్పీటీసీ ఉప్పల ప్రసాద్ గౌడ్, దేవారెడ్డి నాగూర్ రెడ్డి, పాముల సురేంద్ర, సుధారెడ్డి, పల్లెమల్లు విజయసారధి రెడ్డి, తన్నమాల కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల రవాణాలో ఎంఈఓ చేతివాటం

మొదటిపేజీ తరువాయి

పెద్దపంజాణి ఎంఈవోలు స్థానిక ఎంఆర్సి సిబ్బంది ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఫోన్లు చేయించి పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిసిం. తమ పాఠశాలలకు సొంత ఖర్చులతో తీసుకెళ్లిన ప్రధానోపాధ్యాయులు రవాణాచార్జీల విషయమై ఎంఈఓను ప్రశ్నించిన కొంత మంది ప్రధానోపాధ్యాయులకు మాత్రం రవాణా చార్జీలను చెల్లించినట్లు విశ్వసనీయ సమాచారం. కొన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి పదకొండు రూపాయల చొప్పున పాఠ్యపుస్తకాల రవాణా చార్జీలను సీఆర్పీల ద్వారా చెల్లింపులు జరిపి ఎంఈఓ స్వాహా చేసినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి పాఠశాలకు స్థానిక ఎంఈఓ ల ద్వారానే పాఠ్యపుస్తకాలను చేరవేసి అవసరమైన రవాణా ఖర్చులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఖాతాలకు జమ చేయవలసిన నిబంధన ఉన్న ఎంఈఓ చేతివాటం ప్రదర్శించి స్థానిక ఎమ్మార్సీ సిబ్బంది ద్వారా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మౌఖిక ఆదేశాలతో పాఠ్యపుస్తకాలను తీసుకెళ్లాలని ఆదేశాలిచ్చినట్లు కూడా తెలిసిం. దీంతో మండలంలోని ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో స్టాక్ పాయింట్ నుండి తమ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను తీసుకెళ్లినట్లు సమాచారం. స్టాక్ పాయింట్ నుండి పాఠశాలలకు చేరివేతకు గాను ప్రతి విద్యార్థికి ప్రభుత్వం చెల్లించే రవాణా చార్జి పదకొండు రూపాయలను ఎంఈఓ చాకచక్యంగా స్థానిక సి ఆర్ పి ల ద్వారా చెల్లింపులు జరిపి స్వాహా చేసినట్లు మండలంలో బాహాటంగానే చర్చించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం రవాణాచార్జీలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఖాతాకు జమ చేయవలసి ఉంటుం. పాఠ్యపుస్తకాల పంపిణీలో స్టాక్ పాయింట్ వద్ద నుండి పాఠశాలలకు స్థానిక ఎంఈవో లే సిఆర్పిల ద్వారా చేరవేసినట్లు, సీఆర్పీలే రవాణా చార్జీలను రవాణా చేసిన వారికీ చెల్లించారని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చెల్లించ లేదని కూడా తెలిసింది. సిఆర్‌పిలు పాఠ్య పుస్తకాల రవాణాలో కేవలం తమ యొక్క సహాయసహకారాలు అందిస్తారు.కానీ వాటికి సంబంధించిన రవాణా భత్యాలను మరియు సక్రమంగా పాఠశాలకు నేరుగా పాఠ్యపుస్తకాలు చేర్చే బాధ్యత పూర్తిగా మండల విద్యాశాఖాధికారుల పైన ఉంటుం. కానీ పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారి మాత్రం తమ తప్పిదాలను (సిఆర్‌పి) కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లపై నెట్టి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోం. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజానిజాలు నిగ్గుతేల్చవలసిన అవసరం ఎంతైనా ఉం.మధ్యాహ్న భోజనానికి బియ్యం తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు పెద్దపంజాణి ఏంఈవో వాట్సాప్ సందేశంమండలంలోని అన్ని పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం స్టాక్ పాయింట్లు కేటాయించారు. దీని ద్వారా ప్రతి పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంంచిన బియ్యాన్ని తరలిస్తుంటారు. కాగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు భోజన నిర్వాహకులకు బియ్యం తీసుకెళ్లాలని చెప్పవలసి ఉండగా పెద్దపంజాణి ఎంఈఓ లు మాత్రం ప్రధానోపాధ్యాయులకు స్టాక్ పాయింట్ల వద్ద నుండి మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించిన బియ్యాన్ని తీసుకెళ్లాలని తమ కార్యాలయ సిబ్బం వాట్సప్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీనిపై కూడా ఎంఈఓలపై పలు విమర్శలు వస్తున్నాయి. దీనిపై కూడా విద్యాశాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఎంఈఓ 2 వివరణపెద్దపంజాణి ఎంఈఓ 2 తులసీరామ్ ను మేజర్ న్యూస్ ప్రతినిధి చరవాణిలో వివరణ కోరగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ రవాణా చార్జీలు విషయంలో ఎటువంటి స్వాహాలు జరగలేదన్నారు . స్టాక్ పాయింట్ల వద్దకు ప్రధానోపాధ్యాయులు వచ్చి మధ్యాహ్న భోజన బియ్యాన్ని తీసుకోవాలని తాము వాట్సాప్ లో మెసేజ్ లు పెట్టలేదని, ఎవరు పెట్టారో తెలియదని చెప్పారు. మేజర్ న్యూస్ ప్రతినిధి ఈ విషయమై మరిన్ని వివరాలు ఎంఈఓ 2 ను అడగడానికి ప్రయత్నించగా ఏమైనా ఉంటే కార్యాలయానికి వచ్చి వివరాలు అడగాలని చరవాణిలో వివరాలు చెప్పడం కుదరదని తెగేసి చెప్పారు.

## టీటీడీకి రూ.2 కోట్లు

# విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెంన ట్రినిటీ కంబైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు గురువారం రూ. 2 కోట్లు విరాళంగా అంంచిం. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినంంచారు. శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న భక్తుడు 24సీటీఆర్38తిరుమల, మేజర్ న్యూస్:మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ. 3 కోట్ల విలువైన నివాస గృహం, రూ. 66 లక్షలు విరాళం . హైదరాబాద్ కు చెంన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు తన మరణానం తరం వీలునామా ద్వారా టీటీడీకి రూ. 3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ. 66 లక్షలను విరాళంగా అంంచి అచంచలమైన భక్తిని చాటుకున్నారు. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న “ఆనంద నిలయం” అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగిం చాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళం గా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 36 లక్షలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ. 6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ. 6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ. 6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ. 6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ. 6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు.తన జీవితాంతం శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్ లు వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అందజేశారు.ఈ మేరకు భాస్కర్‌రావు ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించి ఈ సత్కార్యానికి కృషి చేసినందుకు గాను అభినందనలు తెలియజేశారు.

# బాలల హక్కులపై రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం సభ్యురాలు ఎల్. పద్మావతి తిరుపతి జిల్లాలో పర్యటించి, 2025 జులై 24వ తేదీన జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం జిల్లాలో బాల్య వివాహాల నివారణ, బాలల హక్కుల అమలు చైల్డ్ రిలేటెడ్ యాక్ట్స్ పై వివిధ శాఖల సమన్వయంతో సమీక్షించారు.ఈ సమీక్ష సమావేశం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. సమావేశానికి జిల్లాలోని వివిధ విద్యా, సంక్షేమ, ఆరోగ్య, పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి గౌరీ శంకర్రావు , అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్షణ మియోస్ అన్ని యాజమాన్యాల పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్, ఇతర లైన్డ్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యాంశాలు: బాలల హక్కులపై లోతైన చర్చ చైల్డ్ రైట్ అబ్యూస్, ట్రాఫికింగ్, డ్రాప్‌అవుట్స్, అశ్రద్ధ, బాల కార్మికుల పరిస్థితులపై డేటా ఆధారంగా సమీక్ష జరిగింది. ప్రతి స్కూల్‌లో 12 రకాల కమిటీల ఏర్పాటు చైల్డ్ ప్రొటెక్షన్, గెండర్ సెన్సిటైజేషన్, హెల్త్ అండ్ హైజీన్, స్కూల్ మానిటరింగ్, %ూూ% కమిటీలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. చైల్డ్ మ్యారేజ్ నివారణ బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే మండల, జిల్లా స్థాయిల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని మేడం ఆదేశించారు.చైల్డ్ లైన్ హెల్ప్‌లైన్ నంబర్లు ప్రతి స్కూల్లో హెల్ప్‌లైన్ నంబర్లను బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు.బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో మానవ హక్కులు, బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా తరచూ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థుల సందేహాలు ప్రత్యక్షంగా పరిష్కారం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యోపాధ్యాయులు, అధికారులు అడిగిన ప్రశ్నలకు సభ్యురాలు క్లారిటీతో సమాధానమిచ్చారు. సభ్యురాలి సందేశం: ప్రతి విద్యార్థి తన హక్కుల గురించి తెలుసుకోవాలి. విద్యార్థుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడు, అధికారి, తల్లిదండ్రులపైనే ఉంటుంది. వచ్చే పర్యటనలో స్కూల్ కమిటీలు ఏర్పాటు చేయబడిన విధానం మరియు వారి పనితీరు పరిశీలిస్తాను. సారాంశం ఈ సమీక్ష సమావేశం జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు, మరియు అధికారుల సమన్వయంపై స్పష్టత కలిగించింది. అన్ని శాఖల సమిష్టి చర్యలతోనే బాల్య వివాహాలు, బాల కార్మికులు, డ్రాప్‌అవుట్స్ వంటి సమస్యలను ఎదుర్కొనగలమని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ఎస్సీ హాస్టల్స్ లోని సమస్యలను పరిష్కరించండి

**-ఆర్డీఓకు పిడిఎస్ఓ వినతి**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుపతి ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పీడిఎస్ఓ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ఉదయం ఆర్డీవో కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ఓ తిరుపతి జిల్లా కార్యదర్శి ఆర్. ఆష మాట్లాడుతూ గత చాలా సంవత్సరాలుగా తిరుపతి ఎంఆర్.పల్లి సర్కిల్ వద్దనున్న బాలుర ఎస్సీ హాస్టల్ లో పరిస్థితి ఏమీ బాగోలేదు. అనేక సమస్యల తోటి విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. తాగడానికి కనీసం మంచినీరు కూడా లేదు. శుద్ధ నీరు తాగాల్సిన పరిస్థితి. 200 మంది విద్యార్థులున్న హాస్టల్ లో ఒకే ఒక్క వర్కర్ పనిచేస్తున్నారు. అన్ని పనులు ఆమెకే చెప్పటంతో భోజనం వండుట కూడా లేట్ అయ్యి విద్యార్థులు కాలేజీలకు లేటుగా వెళ్లాల్సిన పరిస్థితి. ఇంకా హాస్టల్ శుభ్రత పూర్తిగా కరువైంది. వారానికి ఒకసారి పిల్లలే రూమ్లు, కారిడార్లు క్లీన్ చేసుకుంటున్నారు. రెండు మూడు నెలలకు ఒకసారి కూడా వాష్రూమ్స్ కడగటం లేదు అంటే పరిస్థితి అర్థం చేసుకోవాలి. బాత్రూం డోర్స్ అన్నీ విరిగిపోయాయి. వందలాది విద్యార్థులకు బట్టలు ఉతకడానికి ఒక చిన్న స్థలములో మాత్రమే ఏర్పాటు ఉంది. కానీ అక్కడ కూడా నీళ్లు పోక కుల్లి కంపు కొడుతోంది. దీనితో విద్యార్థులు వాష్రూమ్స్ లోనే బట్టలు ఉతుకుతున్నారు. ఇలా అనేక సమస్యలు విద్యార్థుల్ని వెంటాడుతున్నాయి. ఎస్సీ ఎస్టీ సంక్షేమ అధికారులు ఒకసారి వచ్చి హాస్టల్ మరియు విద్యార్థుల పరిస్థితులను పరిశీలించాలని, ఆర్వో వాటర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయాలని, కనీసం ఇద్దరు పర్మినెంట్ వర్కర్స్‌ని నియమించాలని, బాత్రూం డోర్స్‌ని బిగించాలని, బట్టలు ఉతుకుటకు సిమెంటు బండలు ఏర్పాటు చేయాలని, పేద విద్యార్థుల బాధలు పట్టించుకోవాలని ఆర్డీవోకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు స్రవంతి దేవేంద్ర మొదలైన విద్యార్థులు పాల్గొన్నారు.

**స్పేస్ వీక్ పోటీల్లో రెయిన్‌బో పాఠశాల**

# విద్యార్థుల విజయం



**రేణిగుంట, మేజర్ న్యూస్:** ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు జరిగిన స్పేస్ వీక్ రాష్ట్ర స్థాయి పోటీల్లో రెయిన్‌బో గ్రూప్ ఆ స్కూల్స్ విద్యార్థులు పలు విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండ్ అతాఉల్లా ఖాన్ మాట్లాడుతూ 69 పాఠశాలల మధ్య నిర్వహించబడిన వక్తృత్వ పోటీలో, కమలిని అనే విద్యార్థిని రెయిన్‌బో స్కూల్ తరఫున పాల్గొని 2వ బహుమతి అందుకొని పోస్టర్ పెయింటింగ్ పోటీలో జూనియర్ కేటగిరీలో: దివ్యసాగర్ (గ్రేడ్ 5) ప్రత్యేక బహుమతి, సీనియర్ కేటగిరీలో, టి. చరిత విద్యార్థిని 2వ బహుమతి , అలాగే కిడ్స్ లెవెల్ పోటీలో: ఆర్. లీనశ్రీ (గ్రేడ్ 4) కన్సోలేషన్ బహుమతిని అందుకున్నారు. అలాగే "స్పేస్ అండ్ ఆస్ట్రానమీ" అంశంపై రాత పరీక్ష లో ఉత్తమ 6 పాఠశాలలను ఎంపిక చేయగా, రెయిన్‌బో విద్యార్థులు 5వ మరియు 6 వ స్థానాలలో నిలిచారు అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 2025 జూలై 17 నుంచి 22వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడిన స్పేస్ వీక్ – 2025 కార్యక్రమాల్లో రెయిన్‌బో గ్రూప్ ఆ స్కూల్స్ విద్యార్థులు పలు విభిన్న పోటీల్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించి పాఠశాలల ఖ్యాతిని మరింత పెంచారు. ఓపెన్ హౌస్ స్పేస్ సైన్స్ క్విజ్ పోటీ ఈ ఏడాదికి గాను ఈ పోటీలో రెయిన్‌బో పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు పాల్గొనగా, అందరూ కూడా బహుమతులు సాధించడం ఆనందంగా ఉంది అని ఆయన తెలిపారు.



## ఆది పరాశక్తి అవతారంలో శ్రీ విరుపాక్షి మారెమ్మ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రవేటు బస్టాండ్ సమీపంలో వెలసి యుండు మహిమాన్విత శక్తి స్వరూపిణి వీరుపాక్షి మారెమ్మ ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా అమ్మవారిని ఆదిపరాశక్తి అవతారంతోఅ–ర్చకులు ప్రత్యేక అలంకారం చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కలిగించారు. అనంతరం భక్తులకు అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కుప్పం మున్సిపాలిటీలో సుపరిపాలనలో తొలి అడుగు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పాతపేట 23,24 వార్డులలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది తర్వాత పార్టీ స్థితిగతులను తెలుసుకొని ప్రజలకి దగ్గరగా వారి సమస్యలు తెలుసుకునే దానికి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంకు ఎంతో స్పందన లభించిందన్నారు. కుప్పం మున్సిపల్ 23,24 వార్డులలో సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలను కలిసి సంక్షేమం మరియు అభివృద్ధి గురించి వివరించి వారి సమస్యలును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ భరత్ , వినయ్ , డీకే కృష్ణ, గోవిందరాజులు, చరణ్, సెంథిల్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షేక్ బాబుకు బొజ్జల రిషిత రెడ్డి శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 15 వవార్డు నందు లాయర్ గౌస్ సోదరులు షేక్ బాబు స్వర్గస్తులయ్యారు. వారి భౌతికాయానికి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు. ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బోయకొండ టిక్కెట్ల అవినీతిలో ఆరుగురు పై కేసు నమోదు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆల యంలో టికెట్ల అవినీతిలో ఆరుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు.... శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఇటీవల పెద్ద భోగం టికెట్ల విషయంలో ఆరుగురు అవినీతికి పాల్పడ్డారంటూ ఉప కమిషనర్ ఏకాంబరం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి పర్మినెంట్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులైన నాగముని, గంగరాజు, విజయ్ కుమార్ రెడ్డి , మునిశేఖర్, హరి ప్రసాద్, సోమశేఖర్ లపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## తల్లిదండ్రులు లేని చిన్నారులకు సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు మండలం విందూరులో తల్లిదండ్రులు లేని చిన్నారులకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందచేశారు. గురువారం ఉదయం ట్రస్ట్ సభ్యులు బాబు, ప్రజేంద్రరెడ్డిల ద్వార బాధిత గిరిజన చిన్నారులకు15 వేల రూపాయలు అందచేశారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న శివ కుటుంబానికి అండగా ఉంటామని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు. గూడూరు మండలం విందూరు గ్రామ గిరిజన కాలనీకి చెందిన 15 సంవత్సరాల ఏకుల శివ తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోవడంతో తాను చదువు మానేసి ఇద్దరు తమ్ముళ్లను, చెల్లెలను పోషించుకుంటూ దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నాడు. వాళ్ల పరిస్థితిని తెలుసుకున్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీనివాసులు నాయుడు ఆర్థిక సాయాన్ని అందించారు. ట్రస్ట్ అధినేత, సభ్యులకు గిరిజన చిన్నారులు కృతజ్ఞతలు తెలిచేశారు.





## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన బాధితులు

**గూడూరు, మేజర్‌న్యూస్** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమకు ముఖ్యమంత్రి దేవుడిలా ఆదుకుంటున్నారని లబ్దిదారులు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌చే క్యాంపు కార్యాలయంలో నగదు చెక్కులను ఆందుకున్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ రెక్కాడితేకాని డొక్కాడని తమ కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార నిధులు మంజూరు చేయించి ఎంఎల్ఏ ఆదుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఎటూ పాలుపోని పరిస్థితుల్లో తమ పరిస్థితిని ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించిన తమ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# టిడిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**మాజీ ఎంపీపీ డి బిందు మాధవి**

**– సుపరిపాలనలో తొలిఅడుగుకు విశేష స్పందన**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని ) సూచనల మేరకు గురువారం మండలంలోని అనుపల్లి గ్రామంలో ప్రభుత్వం ఎడాది సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏడాది పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను సాధించిన విజయాలను వివరించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) అనుపల్లి పంచాయతీలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపుపై ప్రజాభిప్రాయాన్ని అడిగితెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ ఎడాది పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు, వేరుశనగ విత్తనాలు, ఎరువులు సకాలంలో అందజేయడం జరుగుతున్నదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి అధ్యక్షుడు బి సోము రాయల్, బండి విజయ్ కుమార్ రెడ్డి, బూత్ ఇన్చార్జిలు ఆకా దేవరాజులు. కే మధుసూదన్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బి రమణ రెడ్డి, జి. మహేష్ రాయల్, యారం జవహర్ రాయల్, కే కుమార్, పచ్చార్ల జగదీష్, ఆర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజి కుప్పంలో గంజాయి అమ్ముతున్న భార్య భర్తల అరెస్ట్

**- 2 కేజీల గంజాయి స్వాధీనం**
**- డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్**

**నగరి, మేజర్‌న్యూస్:** జిల్లా యస్.పి మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, నగరి సబ్-డివిజన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, అమ్మడం, కొనడం, సేవించడం పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది మరియు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా 24వ తేదీ ఉదయం 7 గంటల ప్రాంతాలో నగరి ఇన్స్పెక్టర్ యన్. విక్రమ్ కి రాబడిన సమాచారం మేరకు, మండల డిప్యూటీ తహశీల్దారు శ్రీ మేఘవర్ణం, రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది తో పాటు నగరి మండలంలోని ఓ. జి కుప్పం గ్రామంలోని మారియమ్మ గుడి వద్ద గంజాయి అమ్ముతున్న ఒక పురుషుడు, ఒక స్త్రీని అదుపులోకి తీసుకొని విచారించగా వారిరువురు ఓ.జి కుప్పం గ్రామానికి చెందిన భార్యాభర్తలు గోగుల శామ్సన్ ఏ రాజు, అతని భార్య ఊర్మిళగా గుర్తించడం జరిగింది, వారి వద్ద నుండి సుమారు 30 వేల రూపాయల విలువ చేసే రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. ఇద్దరు వారికి తెలిసిన వారి వద్ద విశాఖపట్నం, చుట్టు పక్కల ప్రదేశాలలో గంజాయిని తీసుకొని వచ్చి, ఓజి కుప్పం గ్రామం పొలిమెరలో వుంటూ అమ్ముతున్నట్లుగా



గుర్తించామన్నారు. అందులో భర్త గోగుల శామ్సన్ ఏ రాజు పైన నగరి పోలీస్ స్టేషన్‌లో రెండు గంజాయి కేసులలో అరెస్ట్ అయి ప్రస్తుతం బెయిలు పైన వున్నాడు.అందులో ప్రధాన గంజాయి సరఫరాదారుని గుర్తించి వారిని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారన్నారు. వీరిని పట్టుకోవడం లో ప్రతిభ చూపిన ఇన్స్పెక్టర్ విక్రమ్, యస్. ఐ విజయ నాయక్, సిబ్బంది లోకనాథం, గజేంద్ర, సత్య, అశోక్ మరియు భార్గవి లను అభినందించడం జరిగింది. విద్యార్థులు మరియు యువత గంజాయి బారిన పడి జీవితాన్ని పాడుచేసుకోకుండా సామాజిక భాద్యతగా, గంజాయి రవాణా, కలిగి వుండటం, అమ్మడం, సేవించడం మొదలగు విషయాలను ప్రజలు పోలీస్ వారికి తెలియజేసి గంజాయి నిర్మూలనకు సహకరించ వలసిందిగా కోరడమైనది, మీ యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## స్కూల్ డ్రాప్ ఔట్లు లేని జిల్లాగా మార్చాలి : విద్యా ప్రమాణాలు పెరగాలి

**- ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువ సమయం గడపాలి**
**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**




**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి ప్రభుత్వం అనేక వసతులను కల్పిస్తుందని, పుస్తకాలు, యూనిఫారం లు, బూట్లు తదితర అవసరాలన్నిటిని కల్పిస్తు, తల్లికి వందనం కూడా ప్రభుత్వం అందిస్తోందని , అయినప్పటికీ పిల్లలు బడి మానివేయడం అనేది ఆందోళన కలిగిస్తున్న అంశమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్లో గురువారం సమావేశ మందిరంలో, జిల్లా విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ఆయా మండలాల క్లస్టర్ ఉపాధ్యాయులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిఇఓ వరలక్ష్మి, సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 4,447 మంది డ్రాప్ ఔట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని,బడి మాని వేసిన ప్రతి విద్యార్థి ఇంటికి హెడ్ మాస్టర్ వెళ్లి మాట్లాడాలని, విద్యార్థి పరిస్థితిని తెలుసుకొని బడిలో చేర్పించాలని తెలిపారు. పాఠశాలలో ప్రతి తరగతి వారీగా గత రెండు సంవత్సరాలు2023-24,2024-25 లలో చదివిన ప్రతి విద్యార్థి ప్రస్తుతం 2025-26 సంవత్సరాలలో కొనసాగుతున్నారా లేదా గుర్తించి విద్యను కొనసాగించిన విద్యార్థులను డ్రాప్ అవుట్ గా గుర్తించవలయును. గుర్తించిన డ్రాప్ అవుట్ విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని వారి ఇంటికి కనీసం ఐదుసార్లు అయినా సందర్శించి వారి తల్లిదండ్రుల విద్యార్థులతో విద్య యొక్క ఆవశ్యకతను చర్చించి ఆ విద్యార్థులను పాఠశాలలలో తిరిగి చేర్చవలనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికులు గత 20 రోజులుగా సమ్మె చేపట్టడం జరిగింది. అందులో భాగంగా గురువారం కూటమి ప్రభుత్వం ఇంజనీరింగ్ విభాగాన్ని గుర్తించి వారికి 3.500 రూపాయలు పెంచడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ అవుట్సోర్సింగ్ సెక్షన్ వారికి ఒక జీవో నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం మమ్మల్ని గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అవుట్ సోర్సింగ్ నాయకుడు రాజా మాట్లాడుతూ.... తాము అందరం కలిసి ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి వద్దకు వెళ్లి తమ సమస్య పరిష్కరించాలని కోరితే తాను మీకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అందుకు మన పలమనేరు శాసనసభ్యులు అమర్ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ సీఎం, థాంక్యూ అమర్ అన్న, థాంక్యూ డిప్యూటీ సీఎం కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కుట్టి, కార్యదర్శి గిరి, కౌన్సిలర్ బిఆర్సి కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, లతోపాటు అవుట్సోర్సింగ్ కార్మికులు రాజా, ప్రసాద్, చిన్ని, అనుభూ, జీవన్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం అవసరం : ఎంపీ గురుమూర్తి

**- ఎంఎస్ఎంఈ ఎగుమతుల ప్రోత్సాహ మిషన్‌పై లోక్ సభలో ప్రశ్న**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి గురువారం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి పార్లమెంటులో కీలక ప్రశ్నను లేవనెత్తారు. కేంద్ర బడ్జెట్ 2025-26లో ప్రకటించిన ఎగుమతుల ప్రోత్సాహం మిషన్ అమలులో బాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా నుండి ఏవైనా ఎంఎస్ఎంఈ యూనిట్లను గుర్తించారా, అలాగే ఎగుమతిదారులకి ఆర్థిక మద్దతు, క్రాస్-బోర్డర్ ఫ్యాక్టరింగ్, విదేశీ మార్కెట్లలో నాన్-టారిఫ్ అడ్డంకులను అధిగమించడంలో సహాయం పొందారా అని ప్రశ్నించగా ఈ ప్రశ్నకు సమాధానంగా, కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే వెల్లడించిన అంశాలు ఇలా ఉన్నాయి. ఎగుమతుల ప్రోత్సాహ మిషన్‌ను వాణిజ్య, ఎంఎస్ఎంఈ, ఆర్థిక శాఖలు సంయుక్తంగా అమలు చేస్తుండాయని వాణిజ్య విభాగం ప్రధాన నోడల్ శాఖగా పనిచేస్తోందని తెలియజేసారు. ఎంఎస్ఎంఈల ఎగుమతులను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందని అంతర్జాతీయ సహకార పథకం కింద ఎంఎస్ఎంఈలు అంతర్జాతీయ వాణిజ్య మేళాలు, ప్రదర్శనలలో పాల్గొనడానికి ఆర్థిక సహాయం అందిస్తుందని తద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లకు ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు పరిచయం అవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు ఆర్థిక సంవత్సరాలలో ఈ పథకం కింద 7 ఎంఎస్ఎంఈలకు రూ. 16 లక్షల ఆర్థిక సహాయం అందిందని తెలియజేసారు. తిరుపతి జిల్లా ఎంఎస్ఎం ఈలకు కలిగే ప్రయోజనం గూర్చి వివరిస్తూ దేశంలోని అన్ని ఎంఎస్ఎంఈ సంస్థలకు సమాన అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతి వంటి ప్రాంతాల నుండి ఎంఎస్ఎంఈల ఎగుమతి సామర్థ్యాన్ని పెంచడానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ మిషన్, ఇతర సంక్షేమ పథకాలతో కలిపి భారతీయ ఎంఎస్ఎంఈలను అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత పోటీపడేలా చేస్తుందని పేర్కొన్నారు.

**ఎంపి గురుమూర్తి స్పందన :** తిరుపతి వంటి అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి పట్టణాలు, ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలోని ఎంఎస్ఎంఈలకు సమాన అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత రెండు ఆర్థిక సంవత్సరాలలో కేవలం 7 ఎంఎస్ఎంఇ సంస్థలకు రూ. 16 లక్షల ఆర్థికసాయం మాత్రమే అందించడం శోచనీయమని ఎంపి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంఎస్ఎంఇ లని ప్రోత్సహిస్తే రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపి డిమాండ్ చేశారు.

## అందరి చూపు..
# ఐలవ్‌యు సూళ్లూరుపేట పార్క్ వైపు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె. చిన్నయ్య ఆలోచన మేరకు సూళ్లూరుపేట సర్కిల్ సమీపంలో ప్రజలను ఆకట్టు కునే విధంగా ఐ. లవ్‌యు సూళ్ళూరు పేట పేరుతో చిన్న పార్క్‌ను ఏర్పాటు చేశారు. దీంతో చూపరుల చూపు ఈ పార్క్ వైపు చూస్తున్నారు. ఈ యొక్క పార్క్ లోని అంశాలు మొదటది పార్క్‌తూర్పు దిక్కు న ఆంధ్రా, తమిళ నాడు రాష్ట్రాల భక్తుల కోరికలు తీర్చే శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ ఆలయం, రెండవది తూర్పు బాగాన. భారత దేశానికి గుండె లాంటి శ్రీ హరి కోట రాకెట్ కేంద్రం, అంతే కాకుండా ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్లెమింగో లకు నిలయంగా ఉన్న పులి కాట్ సరస్సు, మూడవది పడమర వైపు ఏసు క్రీస్తుకు జన్మ నిచ్చి న మరియమ్మ ఆలయం, ఇక నాలుగవది నెల్లూరు నుంచి చెన్నై. సూళ్లూరుపేట శ్రీచెంగాళ్ళమ్మ ఆలయానికి వెల్లె వారికి అంతే కాకుండ శ్రీ




హరి కోట వైపు వెల్లే వాహాన దారులు ఈ పార్క్ ఏర్పాటు ను చూసి హర్ధం వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు ఈ సర్కిల్ చుట్టూ లైటింగ్ ఏర్పా టు చేయ గలిగితే లైటింగ్ సర్కిల్‌గా పిలుచు కునేందుకు కూడ బాగుంటుందని కొందరు తమ అభిప్రాయాలను తెలియ పరుస్తున్నారు. సూళ్లూరుపేటకు ఎంతో మంది కమిషనర్లు వచ్చారు. పోయారు. కాని సూళ్లూరుపేట గొప్పదనాన్ని తెలియ పరిచే విధంగా సెంటర్ లో ఏర్పాటు చేయడం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని బాయ్యప్పగారి పల్లె పంచాయితి ఎం.కోటూరు హెచ్‌డబ్ల్యు 285వ బూత్‌లో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు రూరల్ రైతు సంఘం అధ్యక్షుడు జగదీష్ నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం డోర్ టు డోర్ అనే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రెసిడెంట్ మూర్తి నాయుడు, ఏ బాబాయ్ నాయుడు, మండల ఎస్సీ సెల్ ఉపా అధ్యక్షులు ఎం. బాలాజీ, పంచాయతీ జనరల్ సెక్రటరీ సి.చక్రపాణి, పంచాయతీ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎం.గుణశేఖర్, గోవిందస్వామి కే.చంద్ర బాబు, వెంకటద్రి,మునస్వామి, సి.కార్తీక్, పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సి. ధీరజ్ (అల్సె) యువ నాయకుడు అరవింద్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అడివిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన గంగవరం మండలంలో చోటుచేసుకుంది. గంగవరం పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా...ఒక గుర్తు తెలియని వ్యక్తి సుమారు 45 నుంచి 55 సం.ల వయస్సు ఉండి, బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్, ఎడమ కాలుకు నీలి క్యాఫ్ ధరించి, అడ్డ పట్టీలు గల బ్లూ లుంగీ, పసుపు, నలుపు అడ్డగీతలు గల ఫుల్ షర్టు, ఒక తెల్లటి కట్ బనియన్, ఒక బ్లూ కలర్ టవల్, లుంగీతో పత్తికొండ గ్రామ ఫారెస్ట్ నందు సంద్ర చెట్టుకు ఉరివేసుకొని మరణించి యున్నాడు. శరీరముపై ఎలాంటి గాయాలు లేవు. సమీపములో ఒక సూపర్ ఎక్సెల్ ద్విచక్ర వాహనము దాని నెంబర్ కే. ఏ 07 ఎస్ 3388 కలదు.ఇతని ఆచూకీ తెలిసినచో గంగవరం ఇన్స్పెక్టర్ కు ఫోన్ నంబర్ 9440796735 కు ఫోన్ చేసి తెలుపవలసినదిగా కోరుతున్నారు.



# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్ వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అందుకు, పెండింగ్ లో ఉన్న మరమ్మత్తుల పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వాటికి సంబంధించిన అంచనాల ప్రతిపాదనలను నిర్దేశించిన గడువులోపు పంపించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలతో పాటు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులు, ఇంజినీరింగ్ శాఖాధికారులతో వసతి గృహాల నిర్మాణ పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆ దిశగా.. వసతి గృహాలలోని పిల్లలకు కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మత్తుల పనులను సకాలంలో నాణ్యతతో నిర్దేశించిన గడువులోపు పూర్తిచేయాలని తెలిపారు. సంబంధిత శాఖలు మరమ్మతుల అవసరాలను గుర్తించి, అవసరమైన నిధుల అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనంగా అవసరమైన నిధులు సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా సమీకరించి మరమ్మతులు పనులు వేగవంతం చేయాలన్నారు. వసతి గృహాల్లో మరుగుదొడ్ల మరమ్మత్తులు, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా, చూసుకోవాలన్నారు.. ప్రతి కొళాయికి ట్యాప్ ఏర్పాటు, ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బులు, వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్టోర్‌కు మెష్, కిటికీలకు దోమల మెష్, తలుపులు, లీకేజీ రహిత గదులు, ఫ్లోరింగ్, తాగునీటి ప్లాంట్ లాంటి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజాసోము, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త పద్మజ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు, అసిస్టెంట్ ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డాక్టర్ పిసి రాయలు పుట్టినరోజు వేడుకలు

# కస్తూర్బా గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సేవా కార్యక్రమాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి 6 గంటలకు కచ్చిపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన పేదలకు పలు సేవా కార్యక్రమాలతో చేయూతనివ్వనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం వద్ద వెయ్యి మంది పేదలకు అన్నదానం చేపట్టనున్నారు. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు శిల్పారామం వాకర్షితలో కలిసి ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తారు. ఉదయం 11 గంటలకు తిరుమలలోని అన్నప్రసాదం కోసం ఆయన టీటీడీకి రూ.10 లక్షలు విరాళం అందంచనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు వివిధ సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో డాక్టర్ పీసీ. రాయులు జన్మదిన వేడుకలు చేపట్టనున్నారు.

# శక్తి క్షేత్రం బోయకొండలో అమావాస్య పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రంబోయకొండ గంగమ్మ ఆలయంలో గురువారం అమావాస్య పూజలను నిర్వహించారు. ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అలంకరణ నిర్వహించారు. అమావాస్య కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పుష్పం అడిగే క్యూ లైన్ తోపాటు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఈఓ ఆలయ ఉప కమిషనర్ ఏకాంబరం యాత్రికులకు వసతులు అధికార అర్చక సిబ్బంది సేవలు అందించారు.

## చాముండేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చదళ్ళ గ్రామంలో ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత జనసేన నేత ఆలయ ధర్మకర్త వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆలయంలో అర్చకులుఉదయం గణపతి ప్రార్ధన వేదపారాయణం కలశస్థాపన అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధద్రవ్యభిషేకం, గణపతి హెూమం, నవగ్రహ ఆరాధన త్రిమూర్తుల హెూమం సప్తమాత్రులకు హెూమం, విషేష చౌడేశ్వరి దేవి మూల మంత్ర హెూమం, పంచదుర్గ హెూమం, జయాది హెూమం, మహపూర్ణహుతి, కుంభాబిషేకం. విశేష అలంకరణ అష్టావధాన సేవ వేదపారాయణ మహా మంగళ హారతి నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి వెంకట్ రెడ్డి నాగరాజు రెడ్డి నరేందర్ రెడ్డి నారాయణ రెడ్డి శంకర్ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమానికి బ్రాండ్ తెలుగుదేశం-గ్రామాల అభివృద్ధి కూటమితోనే సాధ్యం

**- చౌకబారు విమర్శలు మానుకోండి**
**- తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, నాయకులు**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** జనం కర్రు కాల్చి వాత పెట్టినా, జగన్ పరివార్‌లో ఇసుమంతైనా మార్పు లేదని జగన్ అండ్ కో గుణపాటిపాలెంలో చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,నాయకులు పలువురు ఖండించారు. గురువారం పార్టీ చిట్టమూరు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ఐదేళ్ల నిరంకుశ,నియంతృత్వ పోకడలతో ప్రజాక్షేత్రంలో మద్దతు కోల్పోయిన మురళీధర్ చారిత్రాత్మక విజయాన్ని అందుకున్న పాశిం సునిల్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.11 సీట్లతో జనం చీకొట్టినా సుద్దులు చెబుతున్నారన్నారు. అభివృద్ధి,సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ బ్రాండ్ అని,గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందన్నారు.ఎమ్మెల్సీగా అర్ధ రూపాయి అభివృద్ధైనా చేయని మురళీధర్, అభివృద్ధే ధ్యేయంగా నిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న ఎమ్మెల్యేను ప్రశ్నించే అర్హత లేదన్నారు. ఓటమి భారాన్ని తట్టుకోలేక, చంద్రబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేక ఉనికి కోసం చేస్తున్న చౌకబారు విమర్శలను మానుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల దశ, దిశ మారాయని, గ్రామ సభల ద్వారా సమస్యలను గుర్తించి, సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వసతులు అందుబాటు లోకి తెచ్చామన్నారు. సంవత్సరంలోనే 4కోట్లు 35 లక్షలతో అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే



దక్కుతుంది. 2014 నుండి 2019 వరకు గ్రామాలలో చంద్రబాబు నాయుడు వేసిన సిసి రోడ్లు,విద్యుత్ దీపాలు తప్ప వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన ఒక పని కూడా గ్రామాలలో కనిపించలేదని, నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో అఖండ విజయాలు నమోదుచేసి సత్తా చాటుతామన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, నాయకులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, గుండుబోయిన కస్తూరయ్య, కామిరెడ్డి సునీల్ రెడ్డి, బసివిరెడ్డి కృష్ణారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రషీద్,బీసీ సెల్ మండల అధ్యక్షులు దొడ్డగ వెంకటరమణయ్య, యువత మండల అధ్యక్షులు దువ్వూరు సాయిమౌళి రెడ్డి ,కంటేపల్లి దేవుడు, కాపులూరు చెంచురామయ్య ఆచారి, కల్లూరు మణి,బందిలి అంకయ్య, సుధాకర్ రెడ్డి,శివారెడ్డి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు కేంద్రంగా " జిల్లా" కమిటీకి ప్రతిపాదనలు

**- ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్**

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిపాదనల కమిటీకి గూడూరు కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ప్రతిపాధనలు ఇవ్వనున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి పాలకులు నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరును ఎంతో దూరంగా ఉన్న తమ సంస్కృతి సంప్రదాయాలకు విరుద్ధమైన తిరుపతి(రాయలసీమ) కేంద్రంగా ఏర్పాటు చేసిన జిల్లాలో కలిపారు. దీనిపై అప్పట్లోనూ ఇపుడు తీవ్రంగా వ్యతిరేకించే వారిలో తాము మొదటి వరుసలో ఉంటామని పేర్కొన్నారు. నాడు తిరుపతి జిల్లాలో కలపడంపై ఈ ప్రాంత ప్రజలు అంతా తీవ్రంగా వ్యవతిరేకిస్తుంటే వైసిపి నాయకులు ర్యాలీలు నిర్వహించి సంబరాలు జరుపుకుని నేడు తమపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. తాము ఇప్పటికీ గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలన్న డిమాండ్‌కు కట్టుబడి ఉన్నామన్నారు. అయితే ఇటీవాల ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మండలాలు, డివిజన్ కేంద్రాలు, జిల్లాల ఏర్పాటులో ఏర్పడిన అసమతుల్యతను సరిదిద్దేందుకు కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ ఎదుట తమ నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపడమా లేకుంటే గూడూరు కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని కోరునున్నట్లు తెలిపారు. జనాభ విస్తీర్ణంలోనూ గూడూరు డివిజన్(గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి)కు అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన త్వరలోనే



జరగతుందని అపుడు డివిజన్‌లో మరో నియోజకవర్గం ఏర్పాటు అవుతుందని నాలుగు నియోజకవర్గాలతో కలిపి గూడూరును జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉద్యోగులకు అందరికీ అనుకూలంగా ఉంటుదంని తెలిపారు. వైసిపి నాయకులు ప్రజల ముందుకు పోలేక తమ ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. సంవత్సర ఒక నెల కాలంలో దాదాపు 12 కోట్ల రూపాయలు నియోజక వర్గంలో పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 20 మంది లబ్ధాదారులకు సంబంధించి రూ. 14. 7 లక్షలు చెక్లులు లబద్ది దారులకు అందచేశారు. ఇంకా ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు., నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి (చిల్లకూరు) వెంకటేశ్వర్లురాజు(గూడూరు రూరల్), పలగాటి భాస్కర్‌రెడ్డి(కోట), మధుసూదన్‌రెడ్డి(వాకాడు)ఎఎంసి ఛైర్మెన్‌లు, పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌లు తెలుగుదేశం నాయకులు ఇజ్రాయేల్‌కుమార్, అబ్దుల్ రహీం, నరసింహులు, రాష్ట్ర మహిళ కార్యదర్శి గుండాల లీలావతి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, వెదనపర్తి భాస్కర్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, కోట సతీష్ యాదవ్ జలీల్(కోట),,మోహన్‌రెడ్డి, మధుయాదవ్ (కోట),మండల నాయకులు ఆయా గ్రామాల ఇన్‌చార్జ్‌లు లబ్దిదారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి నిరంతరం కృషి

**- శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లొ ఏర్పాటు చేయవలసిన వసతులు, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కావలసిన మౌలిక వసతులపై చర్చించి దాతలు ప్రభుత్వ సహకారంతో కార్పొరేట్ స్థాయిలో హాస్పిటల్‌ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో సభ్యులు వినయ్ కుమార్, సుమతి, రమేష్ బాబు, కుమార్. హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు సుధీర్ రెడ్డి స్నేహితుడు ఆశ్రత ఇన్ఫ్రా అధినేత డివిఎస్ శ్రీధర్ వర్మ ఐదు లక్షలు రూపాయలకు హాస్పిటల్ లో అవసరమైన పరికరాలను అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. వారికి హాస్పిటల్ తరపున ధన్యవాదములు తెలిపారు.



## దోమల నివారణకు మందు పిచికారి

**– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల నివారణకు మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు గురువారం మున్సిపాలిటీ పరిధిలో పిచికారీ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమల నివారణ చర్యల భాగంగా పురపాలక సంస్థ పారిశుధ్య శాఖ ప్రతిరోజూ యాంటి లార్వా స్ప్రే పిచికారీ కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడకుండా...నీటి నిల్వలు ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్, యాంటీ లార్వా మందులు పిచికారీ చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో పురపాలక సంస్థ నిత్యం ఈ కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తోందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. మున్సిపాలిటీ నుంచి నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించండి

**–శ్రీకాళహస్తీశ్వర ప్రైవేట్ పాఠశాలలు అసోసియేషన్**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రైవేట్ పాఠశాలలు సమస్యలు పరిష్కరించాలని ప్రైవేట్ పాఠశాలలు కరస్పాండెంట్లు ఎంఈఓ 2 బాలయ్య, మండల విద్యాధికారి ఎంఈఓ శ్రీకాళహస్తిను కలిశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలకు ఎదురవుతున్న ఒక ముఖ్యమైన సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ, తమ పాఠశాలల్లో బకాయి ఫీజు ఉన్న విద్యార్థుల వివరాలను ప్రభుత్వ పాఠశాలల లాగిన్లకు అనధికారంగా ముట్టజెప్పడం జరుగుతోందని తెలిపారు. విద్యార్థులు పూర్తిగా ఫీజు చెల్లించకుండా ఈ మార్పులు జరగడం వల్ల ప్రైవేట్ పాఠశాలలకు ఆర్థిక నష్టం వాటిల్లుతోందని వారు పేర్కొన్నారు. మండల విద్యాధికారి బాలయ్య మాట్లాడుతూ ఈ సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఇతర పాఠశాలలు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## కుటమి పాలనలో గ్రామాల అభివృద్ధి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు మేరకు ఇలగనూరు పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు రావెళ్ల మునిరాజానాయుడు ఆధ్వర్యంలో మాజీ పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు , బూత్ ఇన్చార్జి సుశేకర్ నాయుడు. మాజీ సర్పంచ్ మధు నాయుడు ఈడూరు రామయ్య, ఈడూరు పెంచలయ్య, ఈడూరు సుబ్రహ్మణ్యం,పెళ్లూరు రాజగోపాల్, మాజీ సర్పంచ్ మునిరత్నం, తెలుగుదేశం నాయకులు సిఒ క్లస్టర్ వెంకటాచలం యూనిట్ ఇంచార్జు, లెక్కల మురళి నాయుడు మరియు కమల్ కుమార్, బోనుపల్లి రామానాయుడు, శంకరనాయుడు, శేషం నాయుడు, రమణారెడ్డి, వసంత నాయుడు, కనపర్తి శంకర్ నాయుడు, కొన్నలి రాంచంద్రనాయుడు, గురప్ప, కాసారం మాధవయ్య, కనపర్తి చలపతి, ఎస్సీ సెల్ నాయకులు సింగమాల భాస్కర్, గున్నయ్య, మాజీ సర్పంచ్ కనపర్తి చలపతి, కల్లిపూడి సుబ్రహ్మణ్యం, మహిళ అధ్యక్షురాలు, రమాదేవి చంద్రకళ , సర్పంచ్ మాధవి, గజలక్ష్మి ఈడూర్ రమణమ్మ, సచివాలయం సిబ్బంది, టిడిపి తదితర నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌లో వోల్టేజ్ సమస్య తీర్చిన ఎమ్మెల్యే బొజ్జల



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రామచంద్రపురం గ్రామ ప్రజలుకు విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పరిష్కారం చేశారు. రామచంద్రాపురం గ్రామ ప్రజలలో వోల్టేజ్ సమస్యకు ఇబ్బంది పడుతున్నట్టు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ సుధాకర్, ఏఈ బాలాజీ తన సిబ్బందితో కలిసి 100 కెవి ఏ, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి పూజ చేసి ప్రారంభించారు. గతంలో రామచంద్రాపురం కి అగ్రికల్చర్ ట్రాన్స్ఫార్మర్ నుంచి సప్లై ఇచ్చేవారు. ఇప్పుడు 24 గంటలు త్రీఫేస్ సప్లై ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు, సరోజమ్మ, కొన్నలి రమేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తనిఖీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం తిరుమలయ్య పల్లి లోని డంపింగ్ యార్డ్ ను ఎంపీడీవో ఎల్ పురుషోత్తం గురువారం తనిఖీ చేశారు. గ్రామాల్లో సేకరించిన తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని సిబ్బంది కిసూచించారు. మండలంలో జరుగుతున్న ఐవిఆర్ఎస్ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. డంపింగ్ యార్డులలో వర్మి కంపోస్ట్‌ను విధిగా తయారు చేపించాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ ఆదేశించారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి హరిబాబు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో నాటు సారా పూర్తిగా అరికట్టుదాం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆగస్ట్ నెలలో చిత్తూరు జిల్లాలో నాటు సారా పూర్తిగా అరికట్టడం జరుగుతుందని ఉమ్మడి జిల్లాల ఈ ఎస్ విజయ్ శేఖర్ అన్నారు. కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ప్రతిసాత్మకంగా చేపడుతున్న నవోదయ టు జీరో నాటు సారా తిరుపతి జిల్లాలో పూర్తిగా అరికట్టిన ట్లు ఆయన తెలిపారు. చిత్తూరు జిల్లాలో 52 గ్రామాల్లో నాటు సారా పై గ్రామ సభల నిర్వహించిందన్నారు. 30 గ్రామాలలో నాటు సారా పై కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్సైజ్ పోలీసు లు రెవిన్యూ శాఖ , అటవీ శాఖ ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు జిల్లాలో నాటు సారా పై148 కేసులు నమోదు చేశారన్నారు. 185 గ్రామాలు నాటు సారా తయారు చేసినట్లు గుర్తించామన్నారు.17 మందిపై కేసులు నమోదు చేయడం, 492 మందిని బైండ్ ఓవర్ చేశామన్నారు. నాటు సారా 12 గుర్తించి వారి వద్ద రెండు లక్షల 56 వేల 200 రూపాయల నగదు జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 7 మందిపై కేసు దాదాపు రెండు లక్షల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయాలన్నారు. నాటు సారా తయారీదారులైన 290 కుటుంబాలు గుర్తించి వారికి ఆటోలు, పాడిఆవులు , కుట్టు మిషన్లు, గొర్రెలు మేకలు, వీరికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద రుణాలు త్వరలో ఇస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా తయారుచేసిన అమ్మిన ఎవరైనా ఉంటే ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 14405 కాల్ చేసిన వెంటనే 24 గంటల్లో వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ముగ్గురు వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని దానిలో కార్వేటినగరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ఒకరిపై పీడీ యాక్ట్ కేసు చేయడం ఘనత ఎక్సైజ్ సీఐ శిరీష దేవి దక్కిందన్నారు. ఎవరైనా గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపు నిర్వహిస్తే వారిపై దాడులు నిర్వహించి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్ట్ నెల చిత్తూరు జిల్లాలో నాటు సారా రహిత గ్రామాలుగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఈఎస్ శ్రీనివాస్, ఏ ఈ ఎస్ లు కిషోర్ సుబ్రహ్మణ్యం ఎస్ ఐ శ్రావణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు నాలుగు పంచాయతీల్లో సుపరిపాలనలో తొలి అడుగు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నాలుగు పంచాయతీలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా జూలై 25వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు అలిమేలు మంగాపురం( ఏయంపురం), 11 గంటలకు కన్నవరం,12 గంటలకు అల్లపుగుంట, ఒక గంటకు జడేరి పంచాయతీ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా ఏడాది కాలంలో ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేసిన వివిధ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటివరకు అమలు చేసినవి,రానున్న కాలంలో అమలు చేయబోయే పథకాలకు సంబంధించి ప్రజలకు వివరించనున్నట్టు ఆయన చెప్పారు. దీంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ నేపథ్యంలో రేపు జరగనున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి పార్టీ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆవిష్కరణకు సిద్ధమైన ముత్యాల సిరులు



తిరుపతి రూరల్, మేజర్ న్యూస్: కవి భావం సమాజ చైతన్యానికి స్ఫూర్తిని కలిగిస్తుంది. కవి కలం నుండి జాలు వారిన అక్షరం సామాజిక ప్రగతికి పునాది వేస్తుంది. సామాజిక రుగ్మతల పట్ల కవి ఝుళిపించే అస్త్రం సమ సమాజ నిర్మాణ జగతికి శ్రీకారంగా ముత్యాల సిరులు మానవ జీవన లోగిళ్ళ ముంగిట కురియ చేస్తుంది. తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పూడేరు గ్రామానికి చెందిన యువకవి, సాహితీరత్న టి.ముత్యాల సాయి సంఘ శ్రేయస్సును కాంక్షించి వచన,అభ్యుదయ, భావ కవిత సంపుటిని మానసిక మధనం చేసి కలం పట్టి ముత్యాల వంటి శీర్షికతో ముత్యాల సిరులు అనే కావ్యం ద్వారా భావ వ్యక్తీకరణ చేసి కావ్యాన్ని సర్వ సంపూర్ణంగా రచన ప్రక్రియ పూర్తి చేసి ఆవిష్కరణకు సిద్ధపరుస్తున్నారు . ముత్యాల సాయి రచించిన ముత్యాలసిరులు కావ్యం అతి త్వరలోనే వెలుగుచూడనున్నది. ముత్యాల సిరులు కావ్య ఆవిష్కరణ అనంతరం సాహితీ అభిమానులు, భాషా వేత్తలు, పాఠకులు కావ్యాన్ని, కవిని ఆదరించాలని ప్రముఖ కవి ముత్యాల సాయి పేర్కొన్నారు.

## పరీక్షా కేంద్రాల్లో రిజిస్ట్రార్ ఆకస్మిక పరిశీలన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ పరిధిలో ఈ నెల 19 నుంచి జరుగుతున్న ఎంబీఏ నాల్గవ సెమిస్టర్ పరీక్షా కేంద్రాలను రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు గురువారం పరిశీలించారు. ప్రకాశం భవన్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో మౌళిక వసతులపై ఆయన ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి మాస్కాపీయింగ్‌కు పాల్పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు - ప్రజల్లో నమ్మకం, అభివృద్ధిలో నూతన శకం

**– మండల టిడిపి అధ్యక్షులు ఎ.యం.రంగనాథ్**



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలం లోని నేర్నపల్లి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ప్రజలకు క్లుప్తంగా వివరించారు.అనంతరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎ.యం రంగనాథ్.ఇంటింటికి వెళ్లి తమ ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజలకు తమ సుపరి పాలనలోఅందించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా వ్యక్తిగత, గ్రామ సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో కొన్ని డ్రైనేజీలు.తాగునీటి సమస్యలు పాఠశాల సమస్యలు ఉందని కొంతమంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు,మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగరాజ్, పంచాయతీ పార్టీ అధ్యక్షులు రమేష్.టిడిపి నాయకులు అయజ్, టిడిపి నాయకులు కృష్ణ రాయప్ప. నేర్నపల్లి పంచాయతీ సర్పంచ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డు ఏర్పాటు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలం లోని పునబాక గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 508 లో ఉన్న 3 ఎకరాల దరఖాస్తు పట్టా ప్రభుత్వ భూమిలో తహసీల్దార్ హరికృష్ణ ఆదేశాలు మేరకు గ్రామ రెవిన్యూ అధికారి సుధాకర్ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. పట్టాదారు ఈ డికేటీ భూమిని ఒక్క వ్యవసాయానికి మాత్రమే తప్ప ఇతర అవసరాలకు వినియోగించరాదని తెలియచేసారు.ఎవరైన ఈ భూమిని ఇతర అవసరాలకు వినియోగించినట్లు ఐతే చట్ట పరమైన చర్యలు తీసుకోబడయాతని వారు హెచ్చరించారు.

## ప్రసూతి వైద్యశాలలో అన్నదానం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** గురువారం ఆడి అమావాస్యను పురస్కరించుకొని స్థానిక ప్రసూతి వైద్యశాల నందు శాంతస్ఫూర్తి సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 200 మందికి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఆడి అమావాస్య రోజు చాలా విశేష దినమని,ఈ సందర్భంగా పితృదేవతలకు శాంతి చేకూరాలని సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అన్నదానం చేయడం ద్వారా పితృదేవతలకు పుణ్యం అలాగే వారి ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు.తద్వారా మనకు సైతం పితృదేవతల అనుగ్రహం కలుగుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి వారికి తోచిన విరాళాన్ని అందజేయాల్సిందిగా కోరారు. విరాళం అందజే దలచిన వారు 9000469989 నెంబర్ కు ఫోన్ పే ద్వారా కానీ గూగుల్ పే ద్వారా కానీ పంపవచ్చని సురేష్ తెలిపారు.

# రాష్ట్రంలో కూటమి నయవంచన పాలన :ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం నయవంచన పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ధ్వజమెత్తారు. వాకాడు లోని బాలకృష్ణారెడ్డి సేవా క్షేత్రంలో గురువారం వైఎస్సార్సీపీ సీనియర్ నేత కొడవలూరు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలతో కలసి నిర్వహించిన కూటమి ప్రభుత్వ ఏడాది పాలన దగాపై బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని జగనన్న అభిమానులు వేలాది మంది స్వచ్ఛందంగా వచ్చి పాల్గొన్నారు. మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న నయవంచన పాలనను గడప గడపకు తీసుకెళ్ళి వివరిస్తామన్నారు. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు చేసిన మోసాలను అన్ని వర్గాల ప్రజలు చీదరించు కుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్మెంటు అమలు కాక అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుత ఉన్నారన్నారు. కొందరు పిల్లల తల్లిదండ్రులు బిడ్డల చదవు కొరకు పుస్తులు తాకట్టు పెట్టి



ఫీజులు కడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు పెద్ద పీట వేస్తారన్నారు. అనంతరం రాజకీయ విశ్లేషకుడ సీనియర్ నేత దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు జగనన్న అండగా ఉంటాడన్నారు. అనంతరం క్యూర్ కోడ్ పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య, వైసిపి నాయకులు పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, ఏనుగు సుధాకర్ నాయుడు, బి వెంకట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## దుగరాజపట్నం సచివాలయాన్ని ఎంపీడీఓ తనిఖీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలం దుగరాజ పట్నం సచివాలయాన్ని గురువారం ఎంపీడీఓ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయానికి సంబంధించిన రికార్డులు, సచివాలయ సిబ్బంది యొక్క హాజరు పట్టిక తనిఖీ చేయడం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వర్ణాంధ్రప్2047 పి.4కు సంబంధించిన సర్వే యొక్క స్థితిని పంచాయతీ కార్యదర్శి సురేష్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వీలైనంత త్వరగా సచివాలయ పరిధిలో ఉన్నటువంటి ఉన్నత కుటుంబాలు ఆక్వా కల్చర్ కి సంబంధించిన వాళ్ళు ప్రవాస భారతీయులు, భూస్వాములను గుర్తించి, ఈ పి4 సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరించి ఆంధ్ర రాష్ట్రం పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యొక్క ఆశయాన్ని గుర్తుంచుకొని సచివాలయ పరిధిలో పేదలుగా(బంగారు కుటుంబాలని) గుర్తించిన వారిని దత్తత తీసుకోవాలని తెలిపారు, వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ కి తెలియ జేశారు. డిజిటల్ అసిస్టెంట్ ప్రవీణ్ వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్ పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ 25, 26వ వార్డుల్లో పి4పై అవగాహన సదస్సు



**నగరి, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని నగరి వెస్ట్ సచివాలయం విజన్ స్వర్ణ ఆంధ్రా 2047 లో భాగంగా పి 4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్) అన గా పేదరిక నిర్మూలన అనేది ప్రజలను పేదరికం నుండి శాశ్వతంగా బయటకు తీసుకురావడానికి గురించి ప్రజ లకు వివరణ కార్యక్రమం 11 గంటలకు సచివాలయం నందు స్థానిక నాయకులు జి జ్యోతి నాయుడు జి గుణశేఖర్ అధ్యక్షతన సచివాలయ ఎడ్యుకేషన్ మురళి ఆధ్వర్యంలో జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక మహిళలకు చేపట్టిన ప్రత్యేక పథకాల గురించి ఎమ్మెల్యే నియోజకవర్గంలో అనేక సంక్షేమాలకు ప్రజల వద్దకు తీసుకు వెళుతున్నారని నాయకులు తెలిపారు వార్డులో గాని మున్సిపల్ పరిధిలో గాని ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పనిచేయాలని గతంలో ఎన్నోసార్లు గౌరవ శాసనసభ్యులు తెలిపారని ప్రతి ఒక్క అధికారి గుర్తించి ప్రజలకు మంచి చేయాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మురళి, భార్గవి, నవ్య, రజిత దేవి మొదలైన వారు పాల్గొన్నారు.

## పాఠశాలలను పరిశీలించిన మండల అధ్యక్షులు



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిన్నబల్దారు, పంద్యాలమడుగు ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థితిగతులు, అర్ధంతరంగా ఆగిపోయిన నిర్మాణపు పనులను గురువారం మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి పరిశీలించారు. మధ్యా హ్న భోజనంను తనిఖీ చేసి విద్యార్థులను నాణ్యత గురించి ఆరా తీయడం జరిగింది.అదే విధంగా పంద్యాలమడుగు స్కూల్ నందు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు.ఆగిపోయిన నిర్మాణం పనులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలలో అన్నీ వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూపాతి రెడ్డి, మోహన్, స్థానిక నేతలు వెంకటరెడ్డి,లక్ష్మీపతి, సందారెడ్డి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## రమణ మూర్తికి మెరిటోరియస్ టీచర్ అవార్డు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవ సాయ కళాశాల గణాంక శాస్త్రం కంప్యూటర్ అనువర్తనాలు విభాగంలో సహ ఆచార్యులు డా.బి.రమణ మూర్తికి మెరిటో రియస్ టీచర్ అవార్డు లభించింది. ఎన్.జి.రంగా వ్యవసా య విశ్వవిద్యాలయం 57వ వార్షిక స్నాతకోత్సవం గురు వారం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డా. బి.రమణ మూర్తి మెరిటోరియస్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా.ఎం.వి. ర మణ, బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఆనంద్ రెడ్డి



**రామకుప్పం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రామకుప్పం మండలం పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి అన్నారు.రామకుప్పం మండలం, చిన్న బల్దారు గ్రామంలోని ఉన్నత పాఠశాలను టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్ధంతరంగా ఆగిపోయిన స్కూల్ నిర్మాణపు పనులు పరిశీలించడం జరిగిందని తెలిపారు.ఈ విషయాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలలో అన్నీ వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచా యతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆల యంలో అమావాస్య పూజలు గురువారం వైభవంగా నిర్వహిం చారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుటమి పాలనలో మండలాభివృద్ధి: నాగరాజు నాయుడు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో గురు వారం మండలంలోని పాపానాయుడుపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, పేరం ధనంజయులు నాయుడు గారు, పున్నారావు, శివశంకర్‌రెడ్డి, బత్తల గిరినాయుడు, బాబు నాయుడు, సూరినాయుడు, సుధాకర్‌రెడ్డి, క్రిష్ణప్ప మొదలియార్, సీతా పతి ఆచారి, చిరంజీవులు నాయుడు, సుబ్రహ్మణ్యం(యూనిట్) టి.శేఖ ర్, పద్మనాభం నాయుడు, శివ, మురళి,జాఫర్, అర్జున్ బాబు, సుందర బాబు, తాంబా శ్రీనివాసులు, రవికుమార్, రాజేంద్ర, రోశయ్య, క్రిష్ణ, సుబ్రహ్మణ్యం, విజయ్, క్రిష్ణయ్య, భాస్కర్, ఎర్ర బ్బా, లోకేష్, షాహీర్ బాషా, సురేష్, కందవేలు డాక్టర్ మునెయ్య, హంస, గణేష్ నాయుడు, చలపతి నాయుడు, భూపతి నాయుడు, మనోహర్ నాయుడు జయప్ర కాష్ నారాయణ, బాలకృష్ణ, బాలాజీ, రాజగోపాల్, మునేశ్వర్, సత్యం, ఉమాశంకర్, జి.సుబ్బు యాదవ్, సుధాకర్ నాయుడు, మనో హర్ నాయుడు, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, పాపానా యుడుపేట పంచాయతి నాయకులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పీ4 సర్వే



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ4 సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేయాలని ఎంపిడివో మనోహర్ గౌడ్ అధికారులను ఆదేశించారు.గురువారం పీ4 సర్వేపై ఎంపిడివో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం,జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో వున్న 20 శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడం లక్ష్యమన్నారు.ఇందుకు ఇంటింటా సర్వే జరపాలన్నారు.ఈ సర్వే కారణంగా ప్రభుత్వ పథకాల అమలుపై ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు.సర్వేలో పేర్కొన్న 27 ప్రశ్నలకు సమాధానాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ యం పద్మావతి, ఐసిడిఎస్ అధికారులు,ఏపిఓ షీలా,పిఎస్ లు పాల్గొన్నారు.

## విశ్వంలో ఘనంగా ఇన్కమ్ ట్యాక్స్ డే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జీవకోన లోని విశ్వం హైస్కూల్లో ఆదాయపు పన్ను దినో త్సవం గురువారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి సర్కిల్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ డాక్టర్ కేఎం లక్ష్మణ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆదాయపు పన్ను ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్ విశ్వ చందన్ రెడ్డి, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్లు చంద్ర కిరణ్, చేతన్ కుమార్, పి నీలిమ, చార్టెడ్ అకౌంటెంట్ సుదర్శనం నాయుడు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా.. వ్యక్తికి తీవ్ర గాయాలు



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని సుగాల మిట్ట ప్రాంతంలో ద్విచక్ర వాహనం బోల్తా పడి వ్యక్తికి తీవ్రగాలైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది వివరాల్లో కెళ్తే పుంగనూరు మార్కెట్ యార్డ్ సమీ పంలోని శాంతినగర్ కాలనీకి చెం దిన వెంకటరమణ కుమారుడు నాగరాజా మదనపల్లి నుండి ద్విచక్ర వాహనంలో పుంగనూరుకు వస్తుండగా మార్గమధ్యంలో సుగాల మెట్టు దగ్గర వాహనం స్కిడ్ అయి పడటంతో తలకు గద్దం కు తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో 108 సిబ్బంది పైలెట్ గోవర్ధన్ నాగభూషణం ప్రభుత్వ పుంగనూరు ఏరియా హాస్పిటల్ కితరలించారు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సలహా మేరకు మదనపల్లి కు రెఫర్ చేశారు

## మద్యం మత్తులో భార్యపై భర్త దాడి



**పుంగనూరు మేజర్‌న్యూస్:** మద్యం మత్తులో భార్యపై భర్త దాడి చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బోడే వారి పల్లి పంచాయతీ మరసనపల్లి గ్రామానికి చెందిన నరసింహులు భార్య భారతమ్మ(35) తన భర్త తాగి ఇంటికి రావడంతో భార్య మనకు ఇప్పుడే చాలా అప్పులు ఉన్నాయి ఇద్దరు బిడ్డలు ఉన్నారు నువ్వు ప్రతిరోజు ఈ విధంగా తాగి ఇంటికి వస్తే మన సంసారం గడిచేది ఎలా అని అడుగగా తనను బాగా క్రింద పడేటట్లు కొట్టి గాయపరచడం వల్ల నోటిలోని ముక్కులోను రక్తం రావడంతో గమనించిన స్థానికులు పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు గతంలోనూ తన భర్త నరసింహులు మద్యం తాగి కొడుతుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపారని బాధితురాలు తెలిపింది ప్రస్తుతం ఆసుపత్రిలో భారతమ్మచికిత్స పొందుతున్నది

## ఎలుకల మందు తాగి వివాహిత ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు మేజర్‌న్యూస్:** ఎలుకల మందు తాగి వివాహిత ఆత్మహత్య యత్నానికిపాల్పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది బాధితురాలు కథనం మేరకువివరాల్లోకెళ్తే వీకోట మండలంలో రాళ్లపల్లి పంచాయతీ వెర్రి నాగేపల్లికి చెందిన లోకేష్ భార్య వెన్నెల(23) భార్య భర్తలు గొడవపడి వెన్నెల అలిగి తన పుట్టిల్లు అయినా రామసముద్రం మండలం కనగాని గ్రామానికి రెండు రోజులు ముందు వచ్చానని తన భర్త అదే రోజు రాత్రి తన పుట్టింటికి వచ్చాడని అయితే గురువారం మనస్థాపానికి గురైన నేను ఎలుకల మందు తాగానని గమనించిన మా కుటుంబ సభ్యులు పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు అన్నది .



# కాణిపాకంలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు..

మొదటిపేజీ తరువాయి



నుండి వాహన పూజకు పూజ సామాగ్రి తీసుకెళ్తున్న భక్తులను అడిగి ఎంతకు కొనుగోలు చేశారు అని వాకాపు చేయడంతో వారు పూజా సామాగ్రి అధిక ధరలకు విక్రయిస్తున్నారని చెప్పడంతో ఆగ్రహించిన పెంచల కిషోర్ తక్షణం దుకాణం ద్వారా విక్రయించే పూజా సామాగ్రి యొక్క తరఫున భక్తులకు తెలిసే విధంగా ధరల పట్టికను ఏర్పాటు చేయాలని దుకాణ యాజమానికి ఆదేశించారు. అనంతరం పూజ వాహన మండపంలో అర్చకులను మందలించి ఆలయ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో మీ ఉద్యోగాలకు భద్రత ఉండదని హెచ్చరించారు. అలాగే షాపింగ్ కాంప్లెక్స్ నందు పలు దుకాణాలను పరిశీలించి అక్కడ ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రత్యేకించి దుకాణదారులకు వివరించారు ఎక్కడ గాని ప్లాస్టిక్ కవర్లు ఇత పర్యావరణ హానికర వస్తువులను వాడకూడదని పేర్కొన్నారు . ప్రపంచ వ్యాప్తంగా నుండి వచ్చే భక్తులను అధిక దోపిడి చేయకూడదని భక్తుల నుండి ఫిర్యాదులు అందితే ఎలాంటి ఉపేక్ష లేకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టపరంగా చర్యలు తీసుకోవడం తప్పదని మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కాణిపాక స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు స్వామి వారి దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో దర్శనాన్ని కల్పించి వారికి సేవలు అందించడమే తమ ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఆలయంలో ఎక్కడ గాని అవినీతికి తావు లేకుండా భక్తులకు సేవలు అందిస్తున్నామన్నారు. అలాగే కాణిపాక ఆలయ ఉభయదారుల సహకారంతో పాటు స్థానిక శాసనసభ్యులు మురళి మోహన్ ఆధ్వర్యంలో ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో నియోజకవర్గ శాసనసభ్యులు ఎనలేని సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అలాగే సిబ్బంది లో కొంతమంది పై ఫిర్యాదు అందిందని వాటిని విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాణిపాకానికి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు హాలుయ ప్రాంగణంలో గాని ఆ స్వామివారి దర్శనంలో గాని ఏదైనా అన్యాయం జరిగితే లక్షణం తన దృష్టికి తీసుకురావాలని వారి సమక్షంలోని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా తెలిపారు.

# సమస్యల పరిష్కారంపై రెవెన్యూ యంత్రాంగం దృష్టి పెట్టండి



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న ఆశాభావంతో రెవెన్యూ కార్యాలయాలకు వస్తారని, సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో పుంగనూరు, పలమనేరు మండలాల తహశీల్దార్లు, మండల సర్వేయర్ లు, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో జిల్లా కలెక్టర్, డి ఆర్ ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూతహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ శాఖకు సంబంధించి రికార్డుల నిర్వహణ, రక్షణ బాధ్యత రెవెన్యూ అధికారులదేనని, రికార్డుల నిర్వహణ సక్రమంగా జరిగినట్లయితే ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుండి అందిన అర్జీలకు క్షేత్రస్థాయిలో సరైన విచారణ జరిపి న్యాయం చేకూర్చి, సంతృప్త స్థాయిలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రజల నుండి అందిన అర్జీలకు మండల స్థాయిలోనే సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, సరియైన కారణం ఉంటేనే జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కు పంపాలని సూచించారు. సరైన కారణాలు లేకుండా అర్జీలను తిరస్కరించవద్దని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనల మేరకు ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలని అవినీతికి తావు లేకుండా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని తెలిపారు. రెవిన్యూ శాఖ పనితీరుపై ప్రజల నుండి రైతుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుంది, అవినీతి జరిగినట్లు తమ దృష్టికి వస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. రాజకీయ మిత్రులకు లొంగవద్దని ఉద్యోగ ధర్మాన్ని విస్మరించవద్దని సూచించారు. రెవెన్యూ సిబ్బంది పై దాడులు జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి అర్జీని నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు. బియాండ్ ఎస్ఎల్ఎ అర్జీలను గరిష్టంగా ఐదు రోజులలోపు పరిష్కరించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. మండలాలలో సమస్యల పరిష్కారంలో డిప్యూటీ తహశీల్దారులకు, తహశీల్దార్లకు వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు సహకరించాలని తెలిపారు. ప్రతివారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పొందుతున్న దాదాపు 400 అర్జీలలో 300 పై చిలుకు రెవెన్యూ రీ సర్వేకు సంబంధించిన అర్జీలు అందుతున్నాయని వీటికి సంబంధించి సరైన రీతిలో ఎండార్స్మెంట్ చేసి సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది తమ సమస్యలను విన్నవించుకోవడానికి ప్రతి మూడవ శనివారం సాయంత్రం 5 గంటల తర్వాత జిల్లా కేంద్రంలోని డిఆర్ఓ ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్ డి ఓ భవాని, తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అసభ్యంగా ప్రవర్తన.. ఎఫ్ఐఆర్ నమోదు

**పుంగనూరు మేజర్ న్యూస్:** మహిళపై అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిఐ సుబ్బరాయుడు వివరాల్లోకి వెళితే పట్టణంలోని ఏటిగడ్డ పాల్యానికి చెందిన లేట్ శ్రీనివాసులు భార్య వనజ ఈనెల 21వ తేదీ రాత్రి ఇంట్లో టీవీ చూస్తుండగా మహబూబ్ బాషా అలియాస్ అమ్ముకుట్టి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమె చేయి పట్టుకుని నువ్వంటే నాకిష్టమని నీవు నాకు కావాలని చేయి పట్టుకోవడంతో ఆమె అరవడంతో పారిపోయాడు అని ఆమె ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## ఆహార పరిశోధన కేంద్రం ఏర్పాటుకు కృషి : విసి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ హోమ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆహారోత్పత్తుల పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వీసీ సీహెచ్ అప్పారావు తెలిపారు. ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్, డైటిక్స్ – ఫుడ్ టెక్నాలజీ, హోమ్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'అప్లికేషన్స్ ఆఫ్ టెక్చర్ అనాలిసిస్ ఇన్ ఫుడ్ సైన్స్' అనే అంశంపై సెనేట్ హాల్లో గురువారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్షాపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో ఫుడ్ టెక్నాలజీ విభాగాన్ని, ఆహార ఉత్పత్తి పరిశ్రమలను అనుసంధానం చేయడం జరుగుతుందని చెప్పారు. మానవ శారీరక నిర్మాణానికి అవసరమైన ఆహారం, నీరు, పోషకాలు, వాటి ప్రాధాన్యతలపై యూఎస్ లోని పూర్వడా వర్సిటీ ప్రొఫెసర్ కృష్ణమూర్తి, రాగిణి శర్మ వివరిరించారు. ఈ వర్క్ షాప్‌లో రిజిస్ట్రార్ భూపతినాయుడు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి, ప్రొఫెసర్ మంజుల, కేవీ సుచరిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ...
అవినీతిపై సమరశంఖం పూరిస్తూ..
ప్రజల పక్షంగా నిలబడి అక్షర పోరాటం చేస్తున్న
నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
18 వసంతాలు పూర్తి చేసుకుని 19వ వసంతంలోకి
అడుగు పెడుతూ వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, పాత్రికేయ
మిత్రులకు మరియు సిబ్బందికి ఇవే నా హార్థిక
శుభాకాంక్షలు...
సూర్య అభిమాని

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## ఆడి కృత్తిక ఉత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు, కమతమూరు క్రాస్ లో నెలకొన్న శ్రీ ప్రసన్న బాల సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానందు 11 వ ఆడి కృత్తిక ఉత్సవ ఆహ్వాన పత్రికను పూజా కార్యక్రమం చేసి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆవిష్కరణ చేశారు. ఆగస్టు 16 వ తేదీ శనివారం శ్రీ ప్రసన్న బాలసుబ్రహ్మణ్య స్వామి ఆడి కృత్తిక ఉత్సవమును ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6 గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, సాయంత్రం నాలుగు గంటలకు పుష్పపల్లకి, బాణ వేడుకలు, పలక వాద్యం, పంబవాద్యం, కోలాటాలు అతివైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, సురేష్, రాజా, రజినిసభ్యులు పాల్గొన్నారు.

## నేడే సుబ్రమణ్య స్వామి ఆలయం సంబంధించి తలనీలాలు వేలం పాట

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆగస్టు 15న జరిగే ఆడికృతిక భక్తులు సమర్పించే తలనీలాలకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని కార్య నిర్వాహక అధికారి కృష్ణ నాయక్ తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు 20000 రూ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు. వివరాలకు 9618655061 సంప్రదించాలన్నారు.

## శ్రీకాళహస్తి పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 54 వవారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, గంధం శ్రీను, నవీన్, ముని చంద్ర, చందు, సాయి, రాజా,ముని కుమార్, వీర మహిళలు బత్తెమ్మ, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా సుపరిపాలనలో తొలి అడుగు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం,చెక్కునత్తం పంచాయితీ ఎస్సీ కాలనిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో గురువారం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన స్థానిక బూత్ ఇంచార్జి బాలు, వినోద్, పార్టీ అధ్యక్షులు బీరప్ప, వెంకటావలంకి రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి అభినందనలు తెలియచేసారు.



# పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు పై శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదన్ రెడ్డి నిరసన

**- వెంటనే విడుదల చేయాలని గాంధీజీకి వినతి పత్రం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తు పట్టణం గాలిగోపురం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నాను. మంచి మనిషి రాష్ట్ర అభివృద్ధి కొరకు ఢిల్లీలో చక్రం తిప్పుతూ జగనన్న తమ్ముడిగా రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మనిషిని తమ రాజకీయ లబ్ధి కోసం అరెస్టు చేయడం దారుణం కూటమి కక్ష పూర్విత రాజకీయాలు ఎల్లకాలం సాగవు అని తెలిపారు. ఉండవల్లి అరుణ్ కుమార్ మాటలను చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకోవాలని రానున్న రోజులలో కూటమికి డిపాజిట్లు కూడా రావని తెలిపారు. ప్రశ్నిస్తానని వచ్చిన పవన్ కళ్యాణ్ ప్రజలను గాలికి వదిలేసి తన సినిమా రేట్లు దారుణంగా పెంచుకొని దీని కోసమే రాజకీయాలకు వచ్చానని చెప్పడం చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారు. లిక్కర్ స్కామ్ అనేది వట్టి అభూతకల్పన. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నాం వాసుదేవ నాయుడు, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరీ కిషోర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,మున్నా రాయల్, జయ శ్యామ్ రాయల్, కంఠ ఉదయ్ కుమార్, మస్తాన్, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, కోలూరు హరినాయుడు, ఆశ కిరణ్, పులి రామచంద్ర, ఫజల్, అస్లాం, వయ్యాల మనోహర్ రెడ్డి, భాస్కర్ ముది రాజ్, రామచంద్రారెడ్డి, గంగాధరం, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, మస్తాన్, శివ కుమార్ యాదవ్, బాలిశెట్టి శేఖర్,పసల కృష్ణయ్య, మొద్దుమూడి రవి, ఇలగనూరు నాగరాజ్, చెంచయ్య నాయుడు, అంకయ్య,గిరిధర్ రెడ్డి, శ్రీరాముల రెడ్డి,కాణిపాకం సురేష్, గఫూర్ భాష, షర్మిల రాగూర్, జుమ్లేష, డాక్టర్ శంకర్,నారాయణ, ఆరిఫ్, మా బాషా, యుగంధర్ రెడ్డి, పెరుమాల చౌదరి, జీవీకే రెడ్డి, అప్పిని సుధాకర్,బాబు, సుబ్రహ్మణ్యం, ముని కుమార్,గౌస్ బాషా, ప్రసాద్, ప్రసాద్ నాయుడు, కామి వెంకటేశ్వర్లు, మంచు సురేఖ, జై కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, నరేంద్ర, మోహన్‌రెడ్డి, రాజా, లోకనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పుల్లయ్య, చంగ్లాలయలు , ప్రభు, చిన్న, మని రాజు,ఆర్ట్ మణి, కలివేలయ్య, కృష్ణారెడ్డి, రామ్మూర్తి, అట్ల రమేష్, ఇలియాజ్, నాగార్జున రెడ్డి, మునరత్నం రెడ్డి, కరిముల్లా, ముని కృష్ణారెడ్డి, రాజేంద్ర, చెంచయ్య నాయుడు, ఊరందూరు రంగయ్య,సాయి, యాకోబ్, సురేష్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సమాగ్రి వితరణ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణం శికారి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు మాజీ ఎంపీటీసీ కృష్ణన్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ లు క్రీడా సామగ్రిని వితరణగా అందజేశారు. దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గత కొంతకాలం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శికారి కాలనీ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల అవసరాలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకొని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇప్పటికే పాఠశాల ఆవరణలో శుభ్రపరచడం వంటి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. అలాగే విద్యార్థులను క్రీడల వైపు మళ్లించే క్రమంలో సుమారు పదివేల రూపాయల విలువ చేసే క్రీడా సామగ్రిని వితరణగా అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సైతం పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. అనంతరం దాతలు కాసేపు వాలీబాల్ ఆడుతూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వేలు, తిరుమగన్, ఆర్ముగం, ఇమ్రాన్, ఇర్ఫాన్, లోకేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చండి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వడ్డెర కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చాలని వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్,వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవల్ల మురళి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు వడ్డెర కులస్తులకు చట్టసభలలో అవకాశం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో జిల్లా కమిటీలు వేసి, అనంతరం మంగళగిరి గుంటూరు మధ్యలో రాజకీయాలకు అతీతంగా 50,000 మందితో వడ్డెర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. మిగతా రాష్ట్రాలలో వడ్డెర కులస్తులు ఎస్సీ ఎస్టీ జాబితాలో ఉన్నారు. వడ్డెరలకు రాజ్యాధికారం రావాలి అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రాజకీయ చర్చా వేదికల నిర్వహించి రౌండ్ టేబుల్ సమావేశాలకు కూడా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు వడ్డే మదన్మోహన్,ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు,వేముల బాల,వడ్డే శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల జగన్నాథ్,వడ్డెర సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

## లాయర్ గౌస్ బాషా కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంకు చెందిన ప్రముఖ న్యాయవాది గౌస్ బాషా సోదరుడు షేక్.యస్.పి బాబు ఆకస్మిక మృతి చెందారు. ఈ ఈ నేడు 15 వవార్డు నగార్పి పాలెం బస్ స్టాండ్ వద్ద వారి స్వగృహం నందు



బాబు పార్థీవదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్,షేక్ గోరా,షేక్ గఫూర్, షేక్ ఫజల్,షేక్ అస్లం,షేక్ బాబు,షేక్ గౌస్ బాష,తిరుపతి ఉమ్మడి జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ జమ్లేష,షేక్ సాగర్ బీ,షేక్ షర్మిల రాగూర్,సుబ్రమణ్యం, కంట ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిత్తూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎస్ ఆర పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట ప్రధాన కూడలి డాక్టర్ వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, చిత్తూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానందరెడ్డి జన్మదిన వేడుకలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ ఆధ్వర్యంలో బాణా సంచాల నడుమ, యువతీ యువకుల బ్యాండ్ మేళాలతో చిందులేస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయబాబు మాట్లాడుతూ.... ఎం సి విజయానంద రెడ్డి మన గ్రామంలో పుట్టడం మన అదృష్టమని, మన గ్రామ కీర్తి ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భవం రోజు నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ... ప్రతిపక్షాలు అక్రమ కేసులకు బెదరకుండా వైఎస్ఆర్సిపి పార్టీని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లారన్నారు. గ్రామస్థాయిలో అతను చేసిన సేవలు నేడు మన కళ్ళ ముందు ఉన్నాయన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరితా జనార్ధన్, ఎంపీటీసీ సభ్యులు కోటిరెడ్డి బాబు,జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, నియోజకవర్గం సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నాగమణి,నాయకులు సుధా, మణి,యుగంధర్, శేషాద్రి, మార్కొండయ్య, గోవింద్ రెడ్డి, హరి రెడ్డి, దొరస్వామి, మాధవ్, చంద్రారెడ్డి, మహేష్, రఘు, భరత్, నీలమ్మ, ఆబురు, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

### డివి ఢిల్లీ కుమారుడు పవన్ ప్రసాద్ ఆధ్వర్యంలో



**ఎస్ఆర్ పురం, మేజర్న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట గ్రామంలో మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి వేడుకలను అంగరంగ వైభవంగా స్థానిక వైసీపీ సర్పంచ్ డివి ఢిల్లీ కుమారుడు పవన్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయానంద రెడ్డి కొత్తపల్లి మిట్ట గ్రామాన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేశారు అని తెలిపారు ఇంకా అతను అనేక పదవులు అనుభవించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కేక్ ఒకరికొకరికి అందించి సంబరాలు చేసుకున్నారు అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న వారికి విజయానంద రెడ్డి బర్త్ డే కానుకగా 300 పండ్ల చెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యనిర్వక కార్యదర్శి విజయబాబు కొండపల్లి సర్పంచ్ గోవింద్ స్వామి బొమ్మైపల్లి సర్పంచ్ గోవిందయ్య కటికపల్లి సర్పంచ్ మార్కొండయ్య బిగ్ బాస్ మైఖేల్ సి కె బాబు మురుగేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మం కోసం పోరాడే యోధుడు కథ : డా పసుపులేటి హరి ప్రసాద్

**– అభిమానుల కోలాహలం మధ్య కేక్ కటింగ్**

**– అభిమాని మురళి రాయల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్**



**రేణిగుంట, మేజర్న్యూస్:** అభిమానుల కోలాహలం మధ్య విడుదలైన థ్రియేటికల్ చిత్రం హరి హర వీరమల్లు సినిమాను బుదవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ సభ్యులు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రేణిగుంట జనసేన నాయకులు మురళి రాయల్ తో కలిసి రేణిగుంట థియేటర్ లో వీక్షించారు. సినిమా ప్రారంభానికి ముందు థియేటర్ బయట పవన్ కళ్యాణ్ అభిమాని మురళి రాయల్ ఆధ్వర్యంలో అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి పవన్ కళ్యాణ్ అభిమానులకు కేక్ పంచి పెట్టి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా డా. పసుపులేటి హరిప్రసా మాట్లాడుతూ చరిత్ర ఆధారంగా తెరకెక్కిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకులను అలరిస్తోందని చెప్పారు. ఈ చిత్రం అద్భుతమైన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నటనతో మరోసారి ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టబోతున్నారు అని, ఇది కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని చెప్పారు.

## రొంపిచెర్ల లో ఘనంగా గ్రంధాలయ దినోత్సవం

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల గ్రంధాలయం లో గ్రంథాలయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. గ్రంధాలయ పితామహుడు, సామాజిక సేవకులు అయ్యంకి రమణయ్య జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారి టి. రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంధాలయాల విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంధాలయాలలో నిఘంటవులు, అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, రామాయణ, మహాభారత పుస్తకాలు దొరుకుతాయని అన్నారు. ప్రతి ఒక్కరికి మేధాశక్తి పెంచుకోవడానికి గ్రంధాలయాలు దోహద పడతాయని అన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ రఘునాథ్ పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా పక్కదారి పట్టింది. కేవలం బటన్ నొక్కుడు తోనే కాలం గడిపేశారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యం లోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలు పొందిందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 40, 41 డివిజన్ల యూనిట్ ఇంచార్జ్ చందు ఆధ్వర్యంలో తంగవేలు కాలనీ, తోటపాళ్యం, వన్నియర్ బ్లాక్, రంచాచారి వీధి వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా తల్లికి వందనం రూ.13వేలు వచ్చిందా గ్యాస్ డబ్బులు పడుతున్నాయా? పింఛన్ వస్తుందా అని ఆరా తీశారు. ఒక మహిళ తల్లికి వందనం డబ్బులు పడలేదని తెలుపగా.. అక్కడికక్కడే సంబంధిత అధికారులను పిలిపించి సత్వరం పరిశీలించి, డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, చిత్తూరులో చేపట్టిన అభివృద్ధి పనులపై కరపత్రాలు పంపిణీ చేశారు. కాలనీలో మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాలనే పూజించాలన్నారు. వీరభద్ర కాలనీలోని లబ్ధిదారులకు వినాయక చవితి రోజున 25 తొపుడు బండ్లు అందిస్తానన్నారు. స్థానిక రామకృష్ణ మున్సిపల్ స్కూల్లో విద్యార్థులకు నోటి పుస్తకాలు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, కాజూరు బాలాజీ, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## షాదీ మహల్ నిర్మాణానికి రూ.3.55 కోట్లతో 80 సెంట్లు స్థలం కేటాయింపు

**- కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ నాయకులు**



**కుప్పం,మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణ పరిధిలో షాది మహల్ నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేస్తామని స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. కుప్పం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్ పలువురు టిడిపి నాయకులు అధికారులతో కలిసి షాదీ మహల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం పట్టణ పరిధిలో షాదీ



మహల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల 55 లక్షలతో 80 సెంట్లు స్థలాన్ని కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. షాదీ మహల్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఏఈ ఆంజనేయులు, సర్వేర్ సాయి, మైనారిటీ నాయకులు సర్దార్, అన్సర్, ఇర్ఫాన్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అసిస్టెంట్ల జాబితాను సిద్ధం చేసి ఇవ్వండి

**- సమావేశంలో తహసిల్దార్ రాజశేఖర్**



**సత్యవేడు, మేజర్ న్యూస్:** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు వారికి సంబంధించిన బూత్ లెవెల్ అసిస్టెంట్ల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలని తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ కోరారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలు,ఓటర్ జాబితా వంటి పలు అంశాలపై ఆయన గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు వారి పోలింగ్ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరం లోపు ఉండేట్టు చూడాలన్నారు. ఓటర్ సంఖ్య 1200 దాటితే పోలింగ్ కేంద్రాల బైపరికేసన్కు అవకాశం ఉంటుందన్నారు. ఆగస్టులో మరోసారి ఇంటింటి సర్వే ఉంటుందన్నారు. అలాగే బుచ్చినాయుడు కండ్రిక మండలం వెస్ట్ వరత్తూరులోని పోలింగ్ కేంద్ర భవనం మరమ్మతుకు గురి కావడంతో అక్కడే వేరే భవనానికి పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్చుతున్నామన్నారు. ఈనేపథ్యంలో తదనంతరం పలు సమస్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రస్తావించారు. ఈ సమావేశానికి బిజెపి నాయకులు బాలాజీ, నరేంద్రబాబు,రవి,గిరిహారన్ ఏసీఎం దిలీప్, సిపిఎం నాయకుడు రమేష్, వైయస్ఆర్సీపీ నాయకుడు శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ డిటి వెంకటేశ్వర్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్,డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## 27న పలమనేరులో ఎస్ వి సి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైదానంలో సీనియర్ మెన్ ఫుట్బాల్ సెలక్షన్స్

**పలమనేరు మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మెన్ ఫుట్బాల్ సెలక్షన్ ట్రైన్స్ ఈనెల 27 వ తేదీన ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటలకు సెలక్షన్స్ నిర్వహించబడుతున్నట్లు,ఆ సంఘం ప్రెసిడెంట్ హేమంత్ రెడ్డి, సెక్రటరీ కిషోర్ కుమార్, నవీన్ కుమార్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ట్రైల్స్ లో పాల్గొదలచిన క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవడానికి ఇదొక సువర్ణ అవకాశము ఈ అవకాశము అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

ప్లేయర్స్ తమ వెంట తీసుకురావాల్సిన డాక్యుమెంట్స్ఆధార్ కార్డు జిరాక్స్ కాపీజనన ధ్రువీకరణ పత్రం జిరాక్స్ మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రిజిస్ట్రేషన్ కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలెను. 8712139311 విక్రమ్ రాజ్,గోపాల్, కిరణ్, జాకీర్, సాగర్, మంజు వారికి తెలపాలన్నారు.

పి-4 కార్యక్రమంపై జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలతో

# జిల్లా కలెక్టర్ సమావేశం

**అధిక సంపద గల టాప్ 10 శాతం వారు బాటమ్ 20% బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం భాగస్వామ్యం కావాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** పేదరికం నిర్మూలన దిశగా పి -4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు బాటమ్ 20% బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారికి సహాయ సహకా రాలు అందించాలనీ కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలోని పారిశ్రామికవేత్తలు స్వచ్ఛంద సంస్థలతో పి-4 పై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర కార్యక్ర మంలో భాగంగా పి- 4 కార్యక్రమ ప్రాధాన్యతను వారికి తెలిపారు. జిల్లాలో చాలా మంది పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛం ద సేవా సంస్థలు కలవని వారందరూ కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాటమ్ 20% కుటుంబాలకు సహాయ సహకారాలు అందించి ఆర్థిక అసమానతలు తగ్గించేలా తమ వంతు కృషి చేయాలని తెలిపారు. పి -4 చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా పేదరికం లేని సమాజం తీసుకురావడం మనందరి బాధ్యత అని అందుకు గ్రామ కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని తెలిపారు. శ్రీకాళహస్తి, నాయుడుపేట, సత్యవేడు, గూడూరు, తదితర మండలాల్లో కంపెనీలు ఉన్నాయని ఈ కంపెనీలు తమ పరిధిలోని ఒక గ్రామం, కొన్ని కుటుంబాలను గుర్తించి ట్యాగ్ చేసుకో వాలని తెలిపారు. వారికి కావాల్సిన విద్య నైపుణ్యం వంటి అవసరాలను తీర్చేలా మార్గదర్శకులు కావాలనే తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ నాయుడు జన్మదిన వేడుకలు



**ఓజిలి,మేజర్ న్యూస్** ఘనంగా ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు 57వ జన్మదిన వేడుకలు ఓజిలిలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు నివాసంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 57వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, ముస్లీం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు అల్లా బక్షు, బెల్లం ప్రభాకర్ నాయుడు,మల్లికార్జున్ యాదవ్, కోటేశ్వరరావు యాదవ్, పేరం శెట్టి నాగయ్య, ఉమ్మడి నారాయణ యాదవ్, ఊస వెంకటేష్ యాదవ్, కోడి పిల్ల సురేష్, యద్దల సుధాకర్ రెడ్డి, మైలాం జయచంద్ర రెడ్డి, ఓజిలి వెంకటయ్య, సుబ్రహ్మణ్యం రాజు, దొమ్మరాజు మోహన్ రాజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులుమాట్లాడుతూ రాజకీయ రంగంలో మండలం వ్యాప్తంగా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ప్రజల అభిమానాన్ని చూర గొన్న నాయకుడన్నారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ప్రతిపక్షంలో ఎన్ను ధన్నుగా నిలిచి పార్టీని విజయ తీరాలకు చేర్చడంలో తన వంతు పాత్ర పోషించి చెరగని ముద్ర వేస్తున్నారని పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి పార్టీ గెలుపు కోసం విచ్చేసిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలవాలని కోరారు. భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులతో సంతోషంగా జీవించాలని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలు ఇంత ఘనంగా జరిపించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని మీకు ఎల్లవేళలా ఉండాలని భరోసా ఇచ్చారు.



# విద్యార్థులకు దుస్తులు, ఐడి కార్డులు వితరణ

**కేవీబీ పురం మేజర్ న్యూస్:** మండలంలోని వేములపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు, గుర్తింపు కార్డులను బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు,స్కౌట్స్ అండ్ గైడ్స్( మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ మరియు స్పోర్ట్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఎం శేఖర్ యాదవ్ వితరణ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా పి. ఎం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవడమే తన ఆకాంక్షా న్ని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన ఎటువంటి పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపా రు. మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి, రవికుమార్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ శివ శేఖర్,సి ఆర్ పి సూపర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధికి ముందుకొచ్చిన జిల్లా వాసి ఎన్నారై



**పెనుమూరు, మేజర్‌న్యూస్** ఆంధ్రప్రదేశ్ మళ్లీ పెట్టుబడు లకు స్వర్గధామంగా మారబోతు న్నది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ప్రత్యేక కార్యా చరణ చేపట్టగా పెనుమూరు మండల లక్కలపూడి వాండ్ల ఊరు సర్పంచ్ నల్లబోతు రామ చంద్ర నాయుడు మనవడు శివ అమెరికాలోని స్ట్రాటజిక్ సొల్యూషన్స్ అండ్ టెక్నాలజీస్ కార్పోరేషన్ (ఎస్ ఎస్ ఏ టి ) ఏఐ కంపెనీకి సీఈఓ గా పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు స్వర్ణాంధ్ర విజన్ 2047 కు అనుగుణంగా తమ సంస్థను ఆంధ్రాలో ఏర్పాటు చేసేందుకు మంత్రి నారా లోకేష్ ను సంప్రదించారు. గురువారం అమరావతి సచివాలయం వద్ద సమావేశమైన ఆయనతో నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధికి ముందుకొచ్చిన మీకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. త్వరలో తమ సంస్థ స్ట్రాటజిక్ సొల్యూషన్స్ అండ్ టెక్నాలజీస్ కార్పోరేషన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రితో భేటీ అవుతామని తెలిపారు.

# ఇంజనీరింగ్ తొలివిడత అడ్మిషన్లు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎట్టకేలకు ఇంజనీరింగ్ తొలివిడత అడ్మిషన్ల జాబితా బుధవారం విడుదల కావడంతో ఇంజనీరింగ్ కళాశాలలు కోలాహాలం నెలకొంది. తొలి విడతల సీట్లు సాధించిన విద్యార్థులు సంబంధిత కళాశాలలో గురువారం రిపోర్ట్ చేసి అడ్మిషన్లు పొందారు. దీంతో జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, డీమ్డ్, అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడిగా మారాయి. తొలిరోజు 56శాతం మేర విద్యార్థులకు అడ్మిషన్లు పొందినట్లు అధికారులు వెల్లడించారు. ఈనెల 27వ తేదీ వరకు తొలివిడత అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగనుంది. అలాగే రెండవ విడత వెన్‌ఆప్షన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ సమాచారం.



# శక్తి యాప్ పై విదార్థులకు అవగాహన

**చిత్తూరు(జూలై 24),(అర్బన్):** చిత్తూరు నగరంలోని టూ డిపో పరిధిలోని విద్యార్థులకు వన్ టౌన్ సిఐ మహేశ్వర సూచనలు మేరకు వన్ టౌన్ ఎ.ఎస్.ఐ శ్రీ దేవి ఆధ్వర్యంలో శక్తి యాప్ పై విద్యార్థిలకు ఫోన్ లో ఇన్స్టాల్ చేయించి గురువారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎ.ఎస్. ఐ శ్రీ దేవి మాట్లాడుతూ..యాప్ ద్వారా ఆపదలో ఉన్న విద్యార్థులు మహిళలు యువతులు పోలీసుల సహాయం పొంది ఆపద నుండి బయటపడవచ్చు అని ఆమె వారికి సూచించారు. చుట్టుపక్కల వారికి కూడా తెలియజేసి వారిని కూడా అవగాహన కల్పించాలని వారికి తెలిపారు. యాప్ ను వినియోగించి ఎప్పుడు సహాయం కావాలన్నా సమయంతో సంబంధం లేకుండా సహాయం అందుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర నాయుడు,పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ హస్త కళలు సాంస్కృతిక ప్రతీకలు

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి దశరథాచారి**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ప్రపంచ దేశాలలో ఒక ప్రత్యేక స్థానం పొంది, సంస్కృ తి, సాంప్రదాయాలకు పెద్దపీట వేసి ఆధునిక నాగరిక తకు పునా దులు వేసిన భారతీయ హస్తకళలు సాంస్కృతిక ప్రతీకలు అని తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి కొనియాడారు. హస్త కళాకారులు సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ని గురువారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి హస్తకళలు అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలను వారికి వివరించడం జరిగింది. అనంతరం కళాకారులు తరపున వారికి శ్రీవేంకటేశ్వర స్వామి దారుశిల్పాన్ని బహూకరించి, కలంకారీ వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, వాణిజ్య విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు హరి, కొయ్య బొమ్మల కళాకారుడు జయముని ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించండి

**మాజీ ఎంపీ చింతా మోహన్**




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రా థమిక పాఠశాలలను పరిరక్షించాలని కోరుతూ గురువారం స్థానిక గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ చింతామోహన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై దాడులు పెరిగాయి అన్నారు. ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను మాడల్ పాఠశాలల పేరిట విలీనం చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. పేద విద్యార్థులను చదువుకు దూరం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్లకు బడ్జెట్లు కేటాయించి సబ్సిడీ రుణాలు పొందే అవకాశం కల్పించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ పేదలు అణగారిన వర్గాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

# జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమం పట్టిషంగా అమలు చేయాలి

**- 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం వయోజన జనాభా కార్యాచరణాత్మక అక్షరాస్యతను100 శాతం సాధించాలి**

**- 2025-26 సంవత్సరానికి మన జిల్లాకు 88,687 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా తీర్చిదిద్దడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్:** జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్రను పట్టిషంగా అమలు చేస్తూ నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా వయోజన విద్య శాఖ అధికారి మహమ్మద్ అజాద్, జిల్లా వయోజన శాఖ నోడల్ అధికారి ప్రసాద్, పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, పిడి రవీంద్ర, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డిఈఓ కెవిన్ కుమార్, ఐసిడిఎస్ పిడి వసంత బాయి లతో ఉల్లాస్ -అక్షర ఆంధ్ర కార్యక్రమం పై జామ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్రను పట్టిషంగా అమలు చేస్తూ నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని, ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి తిరుపతి జిల్లాలో 12,085 మంది వయోజన నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని అమలైన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతమైందన్నారు. 2025-26 సంవత్సరానికి మన తిరుపతి జిల్లాలో 88,687 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్ణయించి బోధనా తరగతులు నిర్వహించాలని తెలిపారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ 100% వయోజన ప్రాథమిక అక్షరాస్యత సాధించాలని లక్ష్యంతో అక్షర ఆంధ్ర అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా 15 -59 సంవత్సరాల వయసుగల మహిళలు, పురుషులకు, కూలీలు, ఎస్ టి, ఎస్ సి మైనారిటీలకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డ్వామా,డి ఆర్ డి ఎ , ఐసిడిఎస్, డీఈ ఓ వంటి సంస్థల సహకారం కీలకం కానుందని, ముఖ్యంగా, నిరక్షరాస్యులను గుర్తించి వారికి స్వచ్ఛందంగా బోధించేందుకు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు.



**కార్యాచరణ ప్రణాళిక**

-ఆగస్టు 7: అక్షరాస్యత కేంద్రాల ప్రారంభం
-ఫిబ్రవరి 2026: బోధనా తరగతుల ముగింపు
-మార్చి 2026: అక్షరాస్యత పరీక్షలు నిర్వహణ

1. విద్యా తరగతులను నిర్వహించేందుకు స్వచ్ఛంద ఉపాధ్యాయులను (%ఎశీశ్రీబత్వవతీ ఎముఎష్ట్రవతీం - ఋం%) గుర్తించి నియమించాలి. ఈ తరగతుల్లో ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత అంశాలను బోధించాలి.
2. అభ్యాసకులను తదుపరి NIOS FLNAT పరీక్షకు సిద్ధం చేయాలి. ఈ పరీక్ష 2026 మార్చిలో నిర్వహించబడే అవకాశం ఉంది. కన్వర్జెన్స్ సమావేశాన్ని త్వరితగతిన నిర్వహించాలని మరియు సులభమైన అమలును నిర్ధారించేందుకు క్రింది అధికారులను శాఖలను కలిపి సమావేశం నిర్వహించాలని సూచించడమైనది:

**జిల్లా స్థాయి కమిటీ**

1 జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ , ఛైర్మన్
2 జిల్లా పరిషత్ సీఈఓ, సభ్యుడు
3 DRDA ప్రాజెక్ట్ డైరెక్టర్, సభ్యుడు
4 MEPMA ప్రాజెక్ట్ డైరెక్టర్, సభ్యుడు
5 మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, సభ్యుడు
6 జిల్లా పంచాయతీ అధికారి, సభ్యుడు
7 జిల్లా విద్యా అధికారి, సభ్యుడు
8 జిల్లా ప్రజాసంబంధాల అధికారి సభ్యుడు
9 జిల్లా G S W S అధికారి, సభ్యుడు
10 ఉప సంచాలకులు/నోడల్ అధికారి, పెద్దల విద్యా శాఖ సభ్యుడు-సంయోజకుడు

**మండల స్థాయి కమిటీ**

1 మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఛైర్మన్
2 %ఱ=ఱూ% అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, సభ్యుడు
3 మహిళా శిశు సంక్షేమ శాఖ %జఱూ%, సభ్యుడు
4 మండల విద్యా అధికారి, సభ్యుడు
5 అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి/సూపర్వైజర్, పెద్దల విద్యా శాఖ సభ్యుడు-సంయోజకుడు

**పట్టణ స్థాయి కమిటీ**

1 మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్
2 సిటీ మిషన్ మేనేజర్, సభ్యుడు
3 మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ, సభ్యుడు
4 మండల విద్యాధికారి, సభ్యుడు
5 అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్/సూపర్వైజర్, ప్రౌఢ విద్యా శాఖ సభ్యులు-కన్వీనర్లుగా వ్యవహరిస్తారు.

**ప్రోగ్రామ్ వివరాలు**

పాఠ్యప్రణాళిక వ్యవధి: 100 గంటలు
15 గంటలు: ఆడియో - విజువల్ కంటెంట్
40 గంటలు: తరగతి గది సెషన్లు
45 గంటలు: అభ్యాస సెషన్లు

**ప్రోగ్రాం వివరాలు**

సమయం: ప్రతిరోజూ సాయంత్రం 5:00 నుండి 7:00 గంటల వరకు
మోడ్: హైబ్రిడ్ (ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్)
స్థలం : గ్రామ/వార్డు స్థాయిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు లేదా కమ్యూనిటీ సెంటర్లు

**శాఖ అందించబోయే అంశాలు**

వాలంటీర్ టీచర్లు లెక్చరర్లకు ఫంక్షనల్ లిటరసీ కోసం ప్రైమర్ పుస్తకాలు 1, 2

డిజిటల్ ఆర్థిక సాక్షరత కోసం 42 డిజిటల్ చిన్న వీడియోలు, వీటిని మొబైల్ పరికరాల ద్వారా ఆన్‌లైన్ సెషన్ల కోసం వినియోగించవచ్చు.జిల్లా వారీగా విధించిన అభ్యాసకుల లక్ష్యాలను (%ూఅఅవఞబతీవ%-11 ప్రకారం) సంబంధిత మండలాలు మున్సిపాలిటీల మధ్య పంపిణీ చేయాలి. తక్కువ అక్షరాస్యత శాతంతో ఉన్న ప్రాంతాలను ప్రాధాన్యతగా గుర్తించి, ఆ ప్రాంతాల్లో పూరణ విధానాన్ని అమలు చేయాలి. అమలులో పురోగతి బడ్జెట్ వినియోగాన్ని పర్యవేక్షించేందుకు, ప్రతి నెలా కన్వర్జెన్స్ సమావేశాలు నిర్వహించాలి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్టంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసేలా చూడాలని తెలిపారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న అల్లాబక్ష ను పరామర్శించిన వైఎస్ఆర్సీపీ నాయకులు

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్ఆర్సీపీ నాయకులు అల్లాబక్షు ను జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్సార్సీపీ నాయకులు పరామర్శించారు. గత వారం రోజులకు తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడుతున్న అల్లాబక్షు ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడ కూడదని ధైర్యంగా ఉండాలని చెప్పారు. అనంతరం మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి తో ఫోన్ లో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ, వాణిజ్య విభాగ కార్యదర్శి మంజూర్, యువజన విభాగ సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు మహబూబ్ బాషా, ఐడియా కాలేషా, గురు, బావాజాన్, శ్రీకాంత్, యశ్వంత్, సాబిల్, బాల సుబ్రమణ్యం రెడ్డి, గురుప్రకాష్ రెడ్డి, కసిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించండి : కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు మేజర్ న్యూస్:** వార్డుల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరాను పక్కాగా పర్యవేక్షించాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ గురువారం ఉదయం 21వ వార్డు పరిధిలో వరిగపల్లి, 6వ వార్డు పరిధిలో సంజయ్ గాంధీ నగర్ లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా తీరును పరిశీలించారు. వరిగపల్లి హరిజనవాడలో ట్యాంకును, నీటి సరఫరా





పైపులైను పరిశీలించారు. పైప్ లైన్లు లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని, ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా సక్రమంగా చేస్తున్నారా లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సంజయ్ గాంధీ నగర్ కాలనీలోని బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణలోని ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. కమిషనర్ వెంట ఎంహెచ్వో డా పి.లోకేష్, ఏఈ లోకేష్, వార్డు కార్యదర్శులు ఉన్నారు.